

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శనివారం 8 ఆగస్టు 2026 పేజీలు : 8

## వివరాల సేకరణను

# గడువులోగా పూర్తి చేయాలి



జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన గ్రామ, పట్టణ డైరెక్టరీల వివరాల సేకరణను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వ రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ కార్యాలయం, న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర జనగణన సంచాలకుల కార్యాలయం మార్గదర్శకాల మేరకు జిల్లాల పరిధిలో

# రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యం

-- 12 సీసీటీవీ కెమెరాల ప్రారంభం.. 20 హెల్మెట్ల పంపిణీ

--వాగ్దరిలో ఘనంగా 'పోలీసులు మీకోసం' కార్యక్రమం

--పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్





# ఎల్‌నినో ప్రభావంతో తక్కువ నీటి అవసరమున్న పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రం లో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరంతో అధిక దిగుబడినిచ్చే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారుల తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వానాకాలం సాగు, వన మహోత్సవం, సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువులు, తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, అవసరమైన విత్తనాలు, ఎరువులు అందు బాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాల వారీగా మూడు జిల్లాల్లో అధిక వర్షపాతం, 21 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, తొమ్మిది జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని, మండలాల వారీగా 126 మండలాల్లో అధిక, 282 మండలాల్లో సాధారణ, 205 మండలాల్లో లోటు, ఎనిమిది మండలాల్లో భారీ లోటు వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. భూగర్భ జలాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ సాగునీటి నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.



# తల్లి--బిడ్డ ఆరోగ్యానికి తల్లి పాలు అమృతంతో సమానం

**రాష్ట్రపతి అవార్డు గ్రహీత, ప్రముఖ విద్యావేత్త గుండేటి యోగీశ్వర్**

**తల్లి పాలపై అవగాహన కల్పించిన లయన్స్ క్లబ్ హైటెక్**

**తల్లి పాల వారోత్సవాల ముగింపు సందర్భంగా గర్భిణీలకు పండ్ల పంపిణీ**





**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):**లయన్స్ క్లబ్ హైటెక్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం మంచిర్యాల నగరంలోని హమాలీవాడలో ఉన్న మొదటి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత, ప్రముఖ విద్యావేత్త గుండేటి యోగీశ్వర్ హాజరై తల్లి పాల ఆవశ్యకతపై సవివరంగా మాట్లాడారు. శిశువు జన్మించిన మొదటి గంటలోనే తల్లి ముర్రుపాలు అందించడం అత్యంత అవసరమని, ఆరు నెలల పాటు శిశువుకు పూర్తిగా తల్లి పాలే ఇవ్వాలని సూచించారు. అనంతరం పిల్లల వైద్యుల సలహా మేరకు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలని తెలిపారు. తల్లి పాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించి అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయని అన్నారు. అదేవిధంగా తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, ఊబకాయం, టైప్--2 మధుమేహం వంటి వ్యాధుల బారిన పడే అవకాశాలు తగ్గుతాయని వివరించారు. ప్రతి తల్లి తల్లి పాల ప్రాముఖ్యతను తెలుసుకుని శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ హైటెక్ కార్యదర్శి చెట్ల రామయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని గర్భిణీ మహిళలకు పండ్లను పంపిణీ చేశారు. గర్భిణీలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ ప్రసవానికి ముందు నుంచే ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కార్యక్రమంలో సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ హైటెక్ అధ్యక్షుడు రాజు పటేల్, కార్యదర్శి చెట్ల రామయ్య, క్లబ్ క్యాబినెట్ సభ్యులు సి. హెచ్. హన్మంతరావు, లయన్ తిరుపతి, నరోత్తమరావు, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, ఈశ్వరమ్మ, హమాలీవాడకు చెందిన తల్లులు, గర్భిణీ మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా తల్లి పాలపై అవగాహన కల్పిస్తూ గర్భిణీలు, బాలింతలకు పలు సూచనలు అందించారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, లయన్స్ క్లబ్ హైటెక్ సేవలను స్థానికులు అభినందించారు.

# మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో






**డిజిటల్ ఓటింగ్‌తో పర్యావరణహితంగా**

**ఉత్సాహంగా స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు**

**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):**మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ ఎన్నికలను తొలిసారిగా డిజిటల్ ఓటింగ్ విధానంలో పర్యావరణ హితంగా, పేపర్‌లెస్ విధానంలో నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ వహీదా, అకాడమిక్ కోఆర్డినేటర్ బి. ప్రియాంక ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్యాపక బృందం, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 350 మంది విద్యార్థినులు తమ ఓటు హక్కును వినియోగించుకుని విద్యార్థి ప్రతినిధులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో కెప్టెన్, వైస్ కెప్టెన్, కల్చరల్ సెక్రటరీ, లైబ్రరీ సెక్రటరీ, మెస్ సెక్రటరీ, హైజీన్ సెక్రటరీ తదితర పదవులకు నిర్వహించిన ఎన్నికల్లో జి. స్వాతి, డి. సుచిత, వై. వైష్ణవి, ఏ. రశ్మిత, ఎస్.కే. అబేదా, ఎం. స్పందన, డి. దివ్య, ఎం. అఖిల, ఏ. సిరివల్లి, ఏ. సాయి ప్రసన్న, ఎం. గీత విద్యార్థినులు విజయం సాధించారు. ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ వహీదా, అధ్యాపకులు అభినందించారు. డిజిటల్ ఓటింగ్ విధానం పారదర్శకంగా, వేగవంతంగా, పర్యావరణహితంగా విజయవంతంగా నిర్వహించబడిందని వారు ప్రశంసించారు. ఎన్నికల నిర్వహణలో ఎన్ఎస్ఎస్--1 కోఆర్డినేటర్ ఎండి. రిజ్వానా బేగం, ఎన్ఎస్ఎస్--2 కోఆర్డినేటర్ ఎస్. సత్యరాణితో పాటు ఇతర సభ్యులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కళాశాలలో ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే దిశగా నిర్వహించిన ఈ ఎన్నికలు విద్యార్థినుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావనను పెంపొందించేందు కు దోహదపడ్డాయని నిర్వాహకులు తెలిపారు.


# వైద్యుల బదిలీతో!రోగులకు స్కానింగ్ కష్టాలు!






**మంచిర్యాలరూరల్ ఆగష్టు07(ప్రజాజ్యోతి)**ప్రభుత్వ ఆస్పత్రి అంటే పేదలకు భరోసా.కానీ అదే ఆస్పత్రిలో ఒక కీలక వైద్యుల బదిలీలతో వేలాది మంది రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తే,దానికి బాధ్యత ఎవరిది?ఇదే ప్రశ్న ఇప్పుడు మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్)ను ఆశ్రయిస్తున్న ప్రజల నుంచి వినిపిస్తోంది.మంచిర్యాల జిల్లాతో పాటుగా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించే ఈ ఆస్పత్రిలో రేడియాలజీ విభాగం అత్యంత కీలకం.ప్రతిరోజూ గర్భిణీలు, ప్రమాద బాధితులు,కడుపు,కిడ్నీ,లివర్ తదితర వ్యాధులతో బాధపడుతున్న రోగులు స్కానింగ్ కోసం వస్తుంటారు.కానీ జిజిహెచ్ ఆసుపత్రిలో రేడియాలజిస్టు వైద్యులు గోదావరిఖని ఆసుపత్రికి బదిలీ అనంతరం మరో వైద్యురాలు లీవ్లో ఉండడంతో పర్మినెంట్ రేడియోలోజిస్ట్ వైద్యుల నియామకం జరగకపోవడంతో స్కానింగ్ సేవలు తీవ్ర ఒత్తిడికి గురైనట్లు తెలుస్తోంది.తాత్కాలికంగా స్కానింగ్ వైద్యుడు విధులు నిర్వర్తిస్తున్నప్పటికీ అవి ప్రజల అవసరాలను పూర్తిగా తీర్చలేకపోతున్నాయనే అభిప్రాయం రోగుల్లో వినిపిస్తోంది. ప్రశ్నలు మాత్రం అనేకం.ఒక వైద్యుడిని బదిలీ చేసే ముందు ప్రత్యామ్నాయంగా మరొకరిని ఎందుకు నియమించలేదు?జిల్లా ఆస్పత్రి వంటి కీలక కేంద్రంలో ఖాళీని ఎందుకు కొనసాగించారు?ఈ నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్న గర్భిణీలు, అత్యవసర రోగుల పరిస్థితిని ఎవరైనా సమీక్షించారా? మరోవైపు జీజీహెచ్ భవనం శిథిలావస్థకు చేరుకుందని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడితే పైకప్పు,గోడల పరిస్థితి చూసి భయపడుతున్నామని వాపోతున్నారు.చికిత్స కోసం వచ్చిన రోగులు ఆరోగ్యం గురించి కాకుండా భవనం గురించి ఆందోళన చెందాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరం.ఇదే సమయంలో కాలేజీ రోడ్డులో నిర్మించిన నూతన జిల్లా ఆస్పత్రి పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రాకపోవడంపై కూడా ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన భవనం ఆలస్యంగా ప్రారంభమవుతుంటే,పాత భవనంలోనే ప్రజలు ఇబ్బందులు పడటం పరిపాలనా వైఫల్యంగా పలువురు అభిప్రాయపడుతున్నారు.జిల్లా ప్రజల ఆరోగ్యం ప్రయోగాలకు వేదిక కాకూడదు. తక్షణమే శాశ్వత రేడియాలజిస్టును నియమించడం ,స్కానింగ్ సేవలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవడం,నూతనంగా నిర్మించిన జిల్లా ఆస్పత్రి భవనాన్ని ప్రారంభించి అన్ని విభాగాలను అక్కడికి తరలించడం వంటి చర్యలు అత్యవసరంగా తీసుకోవాలని ప్రజలు స్థానిక ఎమ్మెల్యేతో పాటుగా జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# వివరాల సేకరణను గడువులోగా పూర్తి చేయాలి




జనగణన--2027 హ్యాండ్‌బుక్ తయారీపై అధికారులకు రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి ఆదేశాలు

మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన గ్రామ, పట్టణ డైరెక్టరీల వివరాల సేకరణను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్లికేరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వ రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ కార్యాలయం, న్యూఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర జనగణన సంచాలకుల కార్యాలయం మార్గదర్శకాల మేరకు జిల్లాల పరిధిలో ఫీల్డ్ ఫంక్షనరీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణల ద్వారా సమాచార సేకరణ, నమోదు ప్రక్రియలో ఏకరూపత, ఖచ్చితత్వం, నాణ్యతను నిర్ధారించేలా సమగ్ర అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు .గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన విద్య, ఆరోగ్యం, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, రవాణా, బ్యాంకింగ్, పోస్టల్ సేవలు, వ్యవసాయం, మార్కెటింగ్ సౌకర్యాలు, సామాజిక--ఆర్థిక మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. చార్జ్ అధికారులు తమ పరిధిలోని ఫీల్డ్ సిబ్బందికి అవసరమైన సాంకేతిక సహకారం అందించడంతో పాటు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ప్రతి గ్రామం, పట్టణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని ఆదేశించారు. నమోదయ్యే ప్రతి సమాచారం సంపూర్ణంగా, ఖచ్చితంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హ్యాండ్‌బుక్ పార్ట్--ఏలో గ్రామ, పట్టణ డైరెక్టరీలు, పార్ట్--బీలో ప్రాథమిక గణన సారాంశం ఉంటాయని తెలిపారు. మొబైల్ యాప్, వెబ్ పోర్టల్, అవసరమైతే భౌతిక షెడ్యూల్ ద్వారా సమాచార



సేకరణ చేపడతామని చెప్పారు. చార్జ్ అధికారుల బాధ్యతలు, ఫీల్డ్ సిబ్బంది నియామకం, యూజర్ ఐడీల సృష్టి, శిక్షణ నిర్వహణ, ఫీల్డ్ వర్క్ పర్యవేక్షణ, డేటా ధృవీకరణ, గౌరవ వేతనాల పంపిణీ, నిర్ణీత గడువులో పనుల పూర్తి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామ, పట్టణ కోడ్ల సక్రమంగా నమోదు చేయడం, తప్పనిసరి వివరాలన్నీ నమోదు చేయడం, డూప్లికేట్ సమాచారం లేకుండా సంబంధిత శాఖల రికార్డులకు అనుగుణంగా డేటాను నమోదు చేయాలని ఆదేశించారు. డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, యూజర్ ఐడీలు, పాస్‌వర్డ్‌లను గోప్యంగా ఉంచాలని, అధికారిక యాప్, వెబ్ పోర్టల్ మాత్రమే వినియోగించాలని, అధికారిక సమాచారాన్ని సోషల్ మీడియా లేదా వ్యక్తిగత మెసేజింగ్ ద్వారా పంచరాదని స్పష్టం చేశారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సహాయ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మొహమ్మద్ విలాయత్ అలీతో పాటు సంబంధిత అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జనగణన హ్యాండ్‌బుక్ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన, మౌలిక వసతుల అభివృద్ధి, విధాన నిర్ణయాలు, పరిశోధనలకు ప్రామాణిక సమాచార గ్రంథంగా ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల సామాజిక, ఆర్థిక, మౌలిక వసతులపై సమగ్ర సమాచారాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి భవిష్యత్ ప్రణాళికాబద్ధ అభివృద్ధికి బలమైన పునాది వేయాలని, అన్ని చార్జ్ అధికారులు, ఫీల్డ్ ఫంక్షనరీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి సమాచార సేకరణ, వెబ్ పోర్టల్‌లో నమోదు ప్రక్రియను నిర్ణీత గడువులోగా విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేంద్ర రాథోడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, ముఖ్య ప్రణాళిక అధికారి, ఉప గణాంక అధికారి రాజేందర్తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వివేకానంద పాఠశాలలో అంగరంగ వైభవంగా బోనాల పండుగ

**జన్నారం,ఆగస్ట్7(ప్రజాజ్యోతి)** జన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద ఆంగ్లము పాఠశాలలో శుక్రవారం రోజున బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు పోతురాజు, బోనాల వేషధారణలో పాల్గొని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరగొండ సతీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం ఆదివారం పాఠశాలకు సెలవులు ఉండటంతో ముందుగానే ఈ బోనాల పండుగను పాఠశాలలో జరుపుకున్నట్లు తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు బోనాల ఉత్సవ వేడుకలు




నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు బోనం బండి బోనాలను అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ తిరుపతి గౌడ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# కర్ణాటక దేవదుర్గ బ్లాక్ లో బంగారం--రాగి అన్వేషణకు సింగరేణి తొలి అడుగు

**అన్వేషణ ప్రారంభానికి కర్ణాటక మైన్స్ అండ్ జియాలజీ శాఖతో ఒప్పందం**

**ఐదేళ్లలో అన్వేషణ పూర్తి చేస్తాం**

**సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు**



మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):సింగరేణి సంస్థ కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్, యాదగిరి జిల్లాల్లో విస్తరించి ఉన్న దేవదుర్గ బ్లాక్‌లో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణలో మరో కీలక ముందడుగు వేసింది. గతంలో ఈ అన్వేషణకు కేంద్ర ప్రభుత్వ వేలంలో లైసెన్స్ పొందిన నేపథ్యంలో, ఇప్పుడు అన్వేషణ పనులు ప్రారంభించేందుకు కర్ణాటక రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ శాఖతో సింగరేణి సంస్థ అధికారికంగా ఒప్పందం కుదుర్చుకుంది బెంగళూరులోని కర్ణాటక మైన్స్ అండ్ జియాలజీ శాఖ కార్యాల యంలో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో కర్ణాటక డీఎంజీ డైరెక్టర్ రంగప్ప, సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు ఈ ఒప్పందం ప్రకారం, సింగరేణి సంస్థకు లైసెన్స్ లభించిన దేవదుర్గ ప్రాంతంలోని 199.13 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఖనిజ అన్వేషణను ఐదేళ్లలో పూర్తి చేయడానికి అంగీకారం కుదిరింది.

**రెండేళ్లలోపు +4 అన్వేషణ పూర్తి చేస్తాం...............**

ఈ సందర్భంగా డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ , ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, దేవదుర్గ ప్రాంతంలోని బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు సింగరేణి గతంలోనే లైసెన్స్ సాధించిందని, ఇప్పుడు వాస్తవ అన్వేషణ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అవసరమైన ఒప్పందం కుదిరిందన్నారు. ఇప్పటికే అధికారులను నియమించామని, త్వరలో మిగిలిన అధికారులు, సిబ్బందిని కూడా నియమించి రెండేళ్లలోపు +4 అన్వేషణను విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రంలో ఈ స్థాయిలో ఖనిజ అన్వేషణ చేపట్టడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారని పేర్కొన్న ఆయన, 13 దశాబ్దాల అన్వేషణ అనుభవం కలిగిన సంస్థగా ఈ కొత్త ప్రాజెక్టును కూడా విజయవంతంగా పూర్తి చేస్తామనే పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఈ సందర్భంగా సహకారం అందించిన కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం, మైన్స్ అండ్ జియాలజీ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.


**అత్యాధునిక సాంకేతికతతో ఖనిజ అన్వేషణ............**

అన్వేషణ కార్యక్రమంలో భాగంగా రిమోట్ సెన్సింగ్, జియోలాజికల్ మ్యాపింగ్, జియోఫిజికల్ సర్వేలు నిర్వహించి, ఎంపిక చేసిన ప్రాంతాల్లో స్కౌట్ డ్రిల్లింగ్ చేపడతారు. అనంతరం సేకరించిన నమూనాలపై పెట్రోగ్రాఫిక్, మినరలాజికల్ అధ్యయనాలు నిర్వహిస్తారు. ఈ నమూనాలపై సమగ్ర మూలకాల విశ్లేషణను కొత్తగా కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన సింగరేణి జియోసైన్స్ ల్యాబొరేటరీలో చేపట్టనున్నారు. అనంతరం సమగ్ర నివేదికను కర్ణాటక మైన్స్ అండ్ జియాలజీ శాఖకు సమర్పించనుండగా, ఆ నివేదిక ఆధారంగా మరింత విస్తృత స్థాయి అన్వేషణ చేపట్టే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఎక్స్‌ప్లోరేషన్ జీఎం పంకజ్ కుల శ్రేష్ఠ, డీజీఎం (జియాలజీ) వి. రాజేశ్వర్, డీవైఎఫ్ ఎం లక్ష్మీప్రియ, సీనియర్ లా ఆఫీసర్ ప్రభందిత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సమస్యలపై ఉద్యమాలకు సిద్ధమవుతున్న కార్మిక సంఘాలు

**12వ వేజ్ బోర్డు, కార్మిక సంక్షేమం, ప్రైవేటీకరణ, కార్మికుల కొరతపై పోరాటానికి కార్యాచరణ**

**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణిలో కార్మిక సమస్యలు రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో గుర్తింపు, గుర్తింపు లేని కార్మిక సంఘాలు ఉద్యమాలకు సిద్ధమవుతున్నాయి. 12వ జేబీసీసీఐ (వేజ్ బోర్డు) ఏర్పాటు, వేతన ఒప్పందం, కార్మికుల కొరత, భద్రతా ప్రమాణాల అమలు, సంక్షేమ పథకాల పరిరక్షణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సమిష్టి పోరాటానికి సంఘాలు కార్యాచరణ రూపొందిస్తున్నాయి. సింగరేణిలో ఒకప్పుడు లక్ష మందికి పైగా పనిచేసిన కార్మికుల సంఖ్య ప్రస్తుతం సుమారు 40 వేలకే పరిమితమైంది. అయితే ఉత్పత్తి లక్ష్యాలు మాత్రం ఏటా పెరుగుతుండటంతో ఉన్న కార్మికులపై పనిభారం అధికమవుతోందని సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భూగర్భ గనుల్లో సరిపడా సిబ్బంది లేకపోవడం, కీలక విభాగాల్లో ఖాళీలు భర్తీ చేయకపోవడం వల్ల ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొంటున్నాయి. ఇటీవల ఒడిశాలోని నైనీ బొగ్గును తెలంగాణకు తరలించడం, రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం సింగరేణి విస్తరణ చర్యలు చేపట్టడం వంటి పరిణామాల మధ్య, ఇప్పటికే ఉన్న గనుల్లో కార్మికుల సమస్యలను ముందుగా పరిష్కరించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. కొత్త గనుల ప్రారంభానికి ముందు భద్రత, సిబ్బంది నియామకాలు, సంక్షేమ చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నాయి. 12వ జేబీసీసీఐ వేతన ఒప్పంద ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, కేంద్ర ప్రభుత్వ స్థాయిలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గత వేతన ఒప్పందంలో వచ్చిన పెండింగ్ అంశాలు, అలవెన్సులు, ఇతర సేవా ప్రయోజనాలను కూడా పరిష్కరించాలని కోరుతున్నాయి. సింగరేణిలో భూగర్భ గనుల సంఖ్య తగ్గుతూ ఓపెన్‌కాస్ట్ గనులు పెరుగుతున్న నేపథ్యంలో స్థానికులకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. భారీ యంత్రాల వినియోగంతో ఉద్యోగాల సంఖ్య తగ్గిపోతోందని, ఖాళీ




పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల సంస్థలో భద్రతా కారణాల పేరుతో ఫోటోలు, వీడియోలు, రీల్స్‌పై ఆంక్షలు విధించడం, కార్మికుల సమస్యలపై స్పందన లోపించడం, పనిముట్లు, రక్షణ పరికరాల కొరతపై కార్మిక సంఘాలు ఇప్పటికే నిరసనలు చేపట్టాయి. అదే విధంగా అధికారుల వేతనాల అప్‌గ్రేడేషన్, పీఆర్‌పీ బకాయిల అంశాలపై అధికారులు కూడా ఆందోళనలు కొనసాగిస్తున్న నేపథ్యంలో సంస్థలో అసంతృప్తి పెరుగుతోందని సంఘాలు పేర్కొంటున్నాయి. సింగరేణి లాభాల్లో కార్మికుల పాత్ర కీలకమైనప్పటికీ వారి సంక్షేమం, వైద్య సేవలు, పదోన్నతులు, గృహ వసతి, పెన్షన్ సంబంధిత అంశాల్లో సరైన ప్రాధాన్యం లభించడం లేదని కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి. సీఎంపీఎఫ్, పెన్షన్, వైద్య సదుపాయాలపై కేంద్ర ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. రాబోయే రోజుల్లో అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని భావిస్తున్నాయి. సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగితే గని స్థాయి నిరసనల నుంచి రాష్ట్రవ్యాప్త ఆందోళనల వరకు కార్యాచరణ చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు కార్మిక సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.

## రాష్ట్రంలోని 33 జిల్లాలకు 33 మంది గౌరవ కమిషనర్లను నియమించాలి

**జిల్లా కలెక్టర్‌కు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వినతిపత్రం**



**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాలకు 33 మంది గౌరవ కమిషనర్లను నియమించాలని కోరుతూ శుక్రవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ గౌరవ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ సూరస్రవతి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సభ్యులు తెలిపారు. సమాచార హక్కు చట్టం మరింత సమర్థవంతంగా అమలవడంతో పాటు ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు ప్రతి జిల్లాకు ఒక గౌరవ కమిషనర్‌ను నియమించడం అవసరమని వినతిపత్రంలో తెలిపారు .ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యదర్శి తోట శ్రీనివాస్, జాతీయ సహాయ కార్యదర్శులు వంగల వివేకానంద్, మార్క నవీన్ కుమార్ గౌడ్, తెలంగాణ స్టేట్ కో-కన్వీనర్ గడప కృష్ణ, తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాశ్ పటేల్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దూడెం శ్రీనివాస్, డి. విజయ భాస్కర్, అలిశెట్టి నర్సయ్య, రాథోడ్ సుభాష్ తదితరులు పాల్గొని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

# చేనేత కార్మికులకు జీవన భద్రత కల్పించాలి

**ప్రతి నియోజకవర్గంలో చేనేత బజార్లు ఏర్పాటు చేయాలి**

**జిల్లా అధ్యక్షుడు గాదాసు బాబు**

**ఘనంగా జాతీయ పద్మశాలి దినోత్సవం**

**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ప్రపంచ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పద్మశాలి దినోత్సవాన్ని పద్మశాలి సంఘం మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గాదాసు బాబు మాట్లాడుతూ చేనేత కార్మికులకు, పద్మశాలి బంధుమిత్రులకు జాతీయ పద్మశాలి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1905 ఆగస్టు 7న స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ వస్త్రాలను వినియోగించాలనే లక్ష్యంతో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమానికి గుర్తుగా ప్రతి ఏడాది ఆగస్టు 7ను ప్రపంచ చేనేత దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు . భారతదేశంలో వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక ఉపాధి కల్పిస్తున్న చేనేత రంగం ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు ఉపాధి, జీవన భద్రత లేకపోవడంతో అనేక మంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులను ప్రత్యేక వర్గంగా గుర్తించి జీవన భద్రత కల్పించడంతో




పాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు "వోకల్ ఫర్ లోకల్" నినాదాన్ని ఆచరిస్తూ స్వదేశీ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి వినియోగించాలని, చేనేత వస్త్రాల వినియోగంపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలో శాశ్వత చేనేత బజార్లను ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు మార్కెట్ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పద్మశాలి సామాజిక వర్గానికి రాజకీయాల్లో కూడా తగిన ప్రాధాన్యం దక్కాలని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం యాదయ్య వంటి అమరవీరులు ప్రాణత్యాగం చేశారని, కొండా లక్ష్మణ్ బాపూజీ



తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా చేనేత కార్మికుల జీవితాల్లో ఆశించిన మార్పులు రాలేదని, ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత వర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు గడ్డం సుధాకర్, దేవసాని నాగరాజు, బొట్ల సత్యనారాయణ, బైరి శంకర్, మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోమల రమేష్, కార్పొరేటర్ దోమల సునీత, వీరాస్వామి, పట్టణ అధ్యక్షుడు రామ్ సత్తయ్య, దోమల లక్ష్మణ్, రుద్ర సత్యనారాయణ, సాంబారి కుటుంబరావు, దేవులపల్లి సమ్మయ్య, దుబ్బ తిరుపతి, చింతకింది తిరుపతి, ఆడెపు రాజబాబు, రచ్చ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేత కార్మికులు (పద్మశాలియులు) రాజ్యాధికారంలో వాటా కోసం పోరాటాలు చేయాలి

**జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా**

**గజెల్లి వెంకటయ్య నేత పిలుపు**






**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):**నేత కార్మికులు (పద్మశాలియులు) రాజ్యాధికారంలో వాటా కోసం పోరాటాలు చేయాలని పద్మశాలి సంఘం నాయకుడు , తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య పిలుపు నిచ్చారు . మంచిర్యాల జిల్లా కేంద్రంలో జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా సోలాపూర్ , భివండి లలో చేనేత రంగంలో ప్రతిభ కనపరిచిన నేత కళాకారులకు పూల బోకేలు అందజేసి శాలువతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకుడు తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, సీమాంధ్ర పెట్టుబడి దారులకు వ్యతిరేకంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన చేనేత జౌళి శాఖ మంత్రి పదవి ని కూడా తృణప్రాయంగా భావించి రాజీనామా చేసి తన చివరి ఊపిరి వరకు తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా అలుపెరగని పోరాటాలు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతేనే మా బతుకులు బాగుపడతాయని ఆత్మ బలి దానం చేసుకున్న సిరిపురపు యాదయ్య ఇంకా ఎంతో మంది నేత కార్మికులు పద్మశాలీయులు తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేశారు అని , కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యి 12 సంవత్సరాలు కావస్తున్నా చేనేత కార్మికుల ఆత్మ హత్యలు ఆగలేదని , ఎన్నికల్లో చేనేత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే చేనేత కార్మికుల ఆత్మ హత్యలు ఆగాలన్న , నేత కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలన్న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 15 శాతం గా ఉన్న పద్మశాలీయులు రాజకీయాలకు అతీతంగా రాజ్యాధికారంలో వాటా సాధన కోసం మేమెంతో మకాంత అనే నినాదంతో, సామాజిక న్యాయం కోసం ఆత్మ గౌరవం కోసం, మన అస్తిత్వం కోసం పోరాటాలు చేసి పార్లమెంట్ లో అసెంబ్లీ లో మంత్రి వర్గంలో కార్పొరేషన్ చైర్మన్ ల లో మన వాటా మనం దక్కించుకోవాలని ఈ సందర్భంగా పద్మశాలియులకు వెంకటయ్య పిలుపునిచ్చారు. అదే విధంగా రాష్ట్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మరియు మైనారిటీ లను కలుపుకొని రాబోయే రోజుల్లో జరగబోయే పోరాటానికి అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు . ఈ సందర్భంగా జై పద్మశాలి, జై జై బీసీ ,జై మార్కండేయ , జై జై మార్కండేయ, జై తెలంగాణ, జై జై తెలంగాణ ,తెలంగాణ అమర వీరులకు జోహర్లు అర్పిస్తూ రాజ్యాధికారంలో వాటా కోసం పోరాడుదాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, పద్మశాలి సంఘం నాయకులు సిఎచ్ మొగిలి ఏ సాగర్ కె కృష్ణ మూర్తి , రాజలింగు ,మల్లయ్య రాజమౌళి లచ్చయ్య నారాయణ చిందం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ ఏరియా నుంచి టీబీజీకేఎస్ కేంద్ర కమిటీకి ఐదుగురు నూతన పదాధికారుల నియామకం

**కార్మికుల సమస్యల పరిష్కారం, సంఘం బలోపేతమే లక్ష్యం**

**టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి**



**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):** కంపెనీలో కార్మికుల సమస్యలు, సంక్షేమ అంశాలను మరింత సమర్థవంతంగా ప్రాతినిధ్యం చేయడం లక్ష్యంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కేంద్ర కమిటీకి శ్రీరాంపూర్ ఏరియా నుంచి ఐదుగురు నూతన పదాధికారులను వెంటనే అమలులోకి వచ్చేలా నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి తెలిపారు. నూతనంగా నియమితులైన వారిలో మాజీ డిప్యూటీ సూపరింటెండెంట్ పెట్టం లక్ష్మణ్ ను డిప్యూటీ జనరల్ సెక్రటరీగా, ఆర్కే-5కు చెందిన ఛార్జ్‌హ్యాండ్ (ఎలక్ట్రికల్) పోగాకు రమేష్ ను జాయింట్ సెక్రటరీగా, ఐకే-1ఏ ఓవర్‌మ్యాన్ పెండ్రి అన్వేష్ ను చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. అలాగే ఆర్కేఎన్‌టీకి చెందిన ఎస్‌డీఎల్ ఆపరేటర్ ఎం.డి. లాలాను, ఎస్ఆర్‌పీ-3 జనరల్ అసిస్టెంట్ గద్దం వెంకట్ రెడ్డిని ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మిరియాల రాజి రెడ్డి మాట్లాడుతూ నూతనంగా నియమితులైన పదాధికారులు కార్మికుల ఫిర్యాదులు, సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు కార్మిక సంక్షేమ పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ కార్మికుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి టీబీజీకేఎస్కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాగా, తమకు సంఘంలో కీలక బాధ్యతలు అప్పగించి కార్మికులకు సేవలందించే అవకాశం కల్పించిన టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సురేందర్ రెడ్డి లకు నూతనంగా నియమితులైన ఐదుగురు పదాధికారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు అ న్నారు.

## కలల ఇంటికి కాంక్రీట్ రూపం..

## ఇందిరమ్మ ఇంటి స్లాబ్ ప్రారంభం



**ఆసిఫాబాద్, ఆగస్టు 7 ప్రజాజ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని ఖమన గ్రామపంచాయతీ పరిధి గొల్లగూడ గ్రామానికి చెందిన నాగోసే కమల--లక్ష్మణ్ కుటుంబానికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా స్లాబ్ పనులను శుక్రవారం ప్రారంభించారు. వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నూలే మెంగజీ, సర్పంచ్ సునీత, ఉపసర్పంచ్ లాహు కుమార్ కొబ్బరికాయ కొట్టి స్లాబ్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేద, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ సొంతింటి కలను సాకారం చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ అధ్యక్షుడు గణేష్, డికొండ మహేష్, కాంగ్రెస్ మాజీ ఉపసర్పంచ్ పెంటు విజయ్, పండు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భ్రమయ్య, గంగాధర్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా బోనాల పండుగ





**బోథ్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** మండలంలోని దన్నూరు బి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నెత్తిన బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ బోనాలు తెలంగాణకు అత్యంత ప్రసిద్ధి చెందిన జానపద ఆధ్యాత్మిక పండుగ అని తెలిపారు. ముఖ్యంగా ఆషాడ మాసంలో భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. బోనం అంటే అన్నం, బెల్లం, పాలు కలిపి వండిన నైవేద్యం తో కూడిన ప్రసాదాన్ని అమ్మవారికి సమర్పిస్తారని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు పోతరాజుల వేషాలు వేప కొమ్మలతో అమ్మవారిని కొలుస్తూ నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చోపడే రాజు ఉపాధ్యాయులు సుకుమార్, స్వాతి, స్వప్న, నటేష్, సంగీత, ఈశ్వర్, గణిత, గంగాధర్, గంగారెడ్డి, ఉదయ్ గ్రామ సర్పంచ్ వెల్మ రోహిణి రెడ్డి ఉప సర్పంచ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ముద్దం వనిత గ్రామ పెద్దలు యువకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి రావాలి



**ఆసిఫాబాద్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి** జోడేఘాట్‌లోని కుమురం భీం మ్యూజియంలో ఈనెల 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని నిర్వహణ కమిటీ సభ్యులు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను ఆహ్వానించారు. శుక్రవారం ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయం లో సుగుణక్కను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆదివాసీల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కాశిఫ్ హష్మీ ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎలగల సాయికుమా ర్,వాంకిడి యావజన అధ్యక్షులు ఉప్పుల కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంతోష్, రాము, భానుచంద్, నిర్వహణ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు తొలి రక్షణ!

**మామడ లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన**

**ఆరు నెలలు తల్లిపాలే.. ఆరోగ్యానికి పునాది!**

**మండల అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో కార్యక్రమం**



**మామడ ఆగస్టు 08 (ప్రజా జ్యోతి)** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని మామడ మండల కేంద్రంలోని రైతు వేదిక లో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల అంగన్వాడీ టీచర్లు అందరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్, అంగన్వాడీ పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాధాన్యత, శిశువుల ఆరోగ్య పరిరక్షణ, తల్లి--బిడ్డల ఆరోగ్యానికి తల్లిపాలు అందించే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. శిశువు పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించడం ప్రారంభించి, మొదటి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు అవసరమైన పోషకాలను అందించడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు. సూపర్వైజర్ శ్యామల మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి " తల్లిపాలే తొలి అడుగు" అని అన్నారు. ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకుని, శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లిపాలతో శిశువుల్లో అనారోగ్య సమస్యలు తగ్గడంతో పాటు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దోహదపడుతుంద ని తెలిపారు. కార్యక్రమంలో పోషకాహారం, శిశు సంరక్షణకు సంబంధించిన చార్టులు, రంగోలి ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వీటి ద్వారా తల్లులు, ప్రజలకు పోషకాహారం, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అంగన్వాడీ సిబ్బంది కృషి చేశారు. ఈ కార్యక్రమంలో బి డబ్ల్యు ఓ వినూత్న, సిడిపిఓ నాగలక్ష్మి, సూపర్వైజర్ శ్యామల, సఖి కేంద్రం టీం , మామడ సర్పంచ్ చంద్రకళ, ఉప సర్పంచ్, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు, మరియు ఆరోగ్య శాఖ ఏ ఎన్ఎంలు గర్భిణీలు బాలింతలు కార్యక్రమంలో పాల్గొన్నారు

# సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకున్నది

**అప్రెంటిస్షిప్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**



**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ వ్యాప్తంగా 300 మంది అప్రెంటిస్‌ల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ అవకాశాన్ని అర్హులైన యువత సద్వినియోగం చేసుకుని భవిష్యత్ ఉద్యోగాలకు అవసరమైన ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కోరారు. సింగరేణి హెచ్‌ఆర్‌డీ విభాగం విడుదల చేసిన ప్రకటన ప్రకారం గత ఐదేళ్లలో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిగ్రీలు లేదా డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు అప్రెంటిస్షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం 300 పోస్టుల్లో 150 మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, 100 మంది నాన్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, 50 మంది డిప్లొమా అభ్యర్థులకు అవకాశం కల్పించారని జి.ఎం. తెలిపారు . ఇంజనీరింగ్ విభాగంలో మైనింగ్--40, ఈఈఈ--35, ఈసీఈ--10, సీఎస్ఈ--10, ఐటీ--5, మెకానికల్--35, సివిల్--15 పోస్టులు ఉన్నాయి. నాన్ ఇంజనీరింగ్ విభాగంలో బీఏ--25, బీఎస్సీ--30, బీకాం--25, బీబీఏ--5, బీసీఏ--5, బీ ఫార్మసీ--10 పోస్టులు ఉన్నాయి. డిప్లొమా విభాగంలో మైనింగ్--20, ఈఈఈ--10, మెకానికల్--10, సివిల్--10 పోస్టులు ఉన్నాయన్నారు . ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ అభ్యర్థులకు నెలకు రూ. 12,300, డిప్లొమా అభ్యర్థులకు రూ. 10,900 స్టైపెండ్ చెల్లించబడుతుందని, 2022, 2023, 2024, 2025, 2026 సంవత్సరాల్లో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ లేదా డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు ఆగస్టు 6 నుంచి ఆగస్టు 16 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు . ముందుగా ఎన్ఏటీఎస్ 2.0 పోర్టల్‌లో నమోదు చేసుకుని, అనంతరం సింగరేణి అప్రెంటిస్షిప్ పోర్టల్‌లో దరఖాస్తు సమర్పించాలి. అనంతరం అవసరమైన ధ్రువపత్రాలతో సమీపంలోని ఎంవీటీసీ కేంద్రాల్లో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం కల్పించిన ఈ అప్రెంటిస్షిప్ అవకాశాన్ని శ్రీరాంపూర్ ప్రాంత యువతతో పాటు అర్హులైన అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఈ శిక్షణ ద్వారా భవిష్యత్‌లో తాము ఎంచుకునే ఉద్యోగాలకు అవసరమైన ప్రాక్టికల్ నాలెడ్జ్, పరిశ్రమ అనుభవం, నైపుణ్యాలు పెంపొందించుకునే అవకాశం లభిస్తుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు.

# విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి భవిష్యత్తులో కెరీరే ముఖ్యం




**మస్కాపూర్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు లొ జడ్జి కుమారి భవిష్య వెల్లడి**

**ఖానాపూర్ ఆగస్టు 7( ప్రజా జ్యోతి )** విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ సమయాన్ని వృధా చేసుకోకుండా భవిష్యత్తులో కెరీరే ముఖ్యంగా పాటుపడాలని ఖానాపూర్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ( ఎం ఎల్ ఎస్ సి ) చైర్‌పర్సన్ ఖానాపూర్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కుమారి భవిష్య విద్యార్థుల ఉద్దేశించి అన్నారు మండలంలోని మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారుఈ సందర్భంగా మేజిస్ట్రేట్ కుమారి భవిష్య మాట్లాడుతూ విద్యార్థులు తమ దృష్టిని సమయాన్ని చదువు వ్యక్తిత్వ వికాసానికి వినియోగించాలని విద్యార్థులకు సూచించారు. సీనియర్ న్యాయవాది వెంకట్ మహేంద్ర మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి బాల్య వివాహం చట్టం , బాల కార్మికుల చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని, చట్టాల పరిజ్ఞానం మంచి పౌరులుగా ఎదగడానికి ఎంతో అవసరమని తెలిపారు. మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ సహ కార్యదర్శి బాశెట్టి శివ మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఉందని, అందరూ బాగా చదివి తమ గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్ జి. నరేంద్రనాథ్ మాట్లాడుతూ, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు, వేధింపులు లేదా సమస్యలు ఎదురైనా భయపడకుండా టోల్ ఫ్రీ చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కు కాల్ చేసి సహాయం పొందవచ్చని విద్యార్థులకు తెలిపారు షబ్బీర్ పాషా మాట్లాడుతూ, విద్యార్థులకు "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్" గురించి అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టేరి రాజశేఖర్ గ్రామ సర్పంచ్ దొనికెని లక్ష్మీ దయానంద్ సీనియర్ న్యాయవాది వెంకట్ మహేంద్ర బక్కశెట్టి కిషోర్ సహకార దర్శి బాశెట్టి శివ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు జి. నరేంద్రనాథ్ షబ్బీర్ పాషా,భూమి రవి ఖదీర్ రాజశేఖర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడీ శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయాధికారి భవిష్యని, భారతదేశం అధ్యక్షులు మట్టిని రాజశేఖర్ ని పాఠశాల తరపున సన్మానించారు విద్యార్థులకు చట్టం హక్కుల పట్ల అవగాహన కల్పించడం హర్షనీయమని ఈ మేరకు న్యాయాధికారికి తదితర న్యాయవాదులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు

# సింగరేణి కార్మికులకు మున్సిపాలిటీలలో 9 శాతం, కార్పొరేషన్‌లో 27 శాతం హెచ్‌ఆర్‌ఏ అమలు చేయాలి

**డీఏ 25 శాతం దాటిన నేపథ్యంలో సవరించిన హెచ్‌ఆర్‌ఏను వెంటనే అమలు చేయాలని**

**సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు, జేబీసీసీఐ సభ్యులు మంద నరసింహారావు**



**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన హెచ్‌ఆర్‌ఏ సర్క్యులర్‌ను తక్షణమే అమలు చేసి, మున్సిపల్ ప్రాంతాల్లో హెచ్‌ఆర్‌ఏను 8 శాతం నుంచి 9 శాతానికి, కార్పొరేషన్ ప్రాంతాల్లో 24 శాతం నుంచి 27 శాతానికి పెంచి అమలు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు, జేబీసీసీఐ సభ్యులు మంద నరసింహారావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, హెచ్‌ఆర్‌ఏను డీఏతో అనుసంధానం చేస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ వల్ల కార్మికుల హెచ్‌ఆర్‌ఏ డీఏ పెరుగుదలకు అనుగుణంగా సవరించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం మున్సిపల్ ప్రాంతాల్లో 0 నుంచి 25 శాతం డీఏ ఉన్న కార్మికులకు 8 శాతం, 25 నుంచి 50 శాతం డీఏ ఉన్న వారికి 9 శాతం, 50 శాతానికి పైబడిన వారికి 10 శాతం హెచ్‌ఆర్‌ఏ వర్తిస్తుందని, అలాగే కార్పొరేషన్ ప్రాంతాల్లో 0 నుంచి 25 శాతం డీఏ ఉన్న వారికి 24 శాతం, 25 నుంచి 50 శాతం డీఏ ఉన్న వారికి 27 శాతం, 50 శాతానికి పైబడిన వారికి 30 శాతం హెచ్‌ఆర్‌ఏ అమలు చేయాల్సి ఉంటుందని వివరించారు. ప్రస్తుతం సింగరేణి కార్మికుల డీఏ 25 శాతానికి చేరుకున్నందున కేంద్ర ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం మున్సిపల్ ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులకు హెచ్‌ఆర్‌ఏను 8 శాతం నుంచి 9 శాతానికి, కార్పొరేషన్ ప్రాంతాల్లో నివసిస్తున్న కార్మికులకు 24 శాతం నుంచి 27 శాతానికి పెంచి వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కార్మికులకు రావాల్సిన హెచ్‌ఆర్‌ఏ పెంపును ఎలాంటి జాప్యం లేకుండా అమలు చేసి, పెరిగిన హెచ్‌ఆర్‌ఏతో పాటు వర్తించే బకాయిలను కూడా చెల్లించాలని సింగరేణి యాజమాన్యాన్ని మంద నరసింహారావు డిమాండ్ చేశారు.

# రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యం

**-- 12 సీసీటీవీ కెమెరాల ప్రారంభం.. 20 హెల్మెట్ల పంపిణీ**

**--వాగ్దరిలో ఘనంగా 'పోలీసులు మీకోసం' కార్యక్రమం**

**--పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్**

**నేరడిగొండ, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి):**ప్రజలకు పోలీసు వ్యవస్థను మరింత చేరువ చేయడం, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "పోలీసులు మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. నేరేడిగొండ మండలంలోని వాగ్దరి గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ సభకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**800 మందికి ఉచిత వైద్య పరీక్షలు:**

ఈ సందర్భంగా ఆదిలాబాద్‌కు చెందిన నిష్ణాతులైన ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యుల సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎస్పీ సందర్శించారు. ఈ శిబిరంలో సుమారు 800 మంది ప్రజలకు ఆర్థోపెడిక్, డెంటల్, పీడియాట్రిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ విభాగాల్లో ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, వైద్య సలహాలు అందించారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇటువంటి శిబిరాలు ఎంతో దోహదపడతాయని ఎస్పీ పేర్కొన్నారు.

**12 సీసీటీవీ కెమెరాల ప్రారంభం:**

నేరేడిగొండ మండల కేంద్రంతో పాటు తర్లం గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన 12 సీసీటీవీ కెమెరాలను జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామం సీసీటీవీ నిఘా నీడలో ఉంటే నేరాల నియంత్రణ సులువవుతుందని, అసాంఘిక శక్తులపై నిఘా ఉంచి నేరస్థులను త్వరితగతిన పట్టుకోవచ్చని తెలిపారు. గ్రామ భద్రతలో ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

**రోడ్డు భద్రతపై అవగాహన -- హెల్మెట్ల పంపిణీ:**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. గ్రామాల్లో హెల్మెట్ లేని వాహనాలను



అనుమతించకుండా ప్రజలే చొరవ చూపాలని పిలుపునిచ్చారు. నిబంధనలు పాటిస్తున్న 20 మంది వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి అభినందించారు.

**గంజాయి, గుడుంబాపై ఉక్కుపాదం:**

గంజాయి, గుడుంబా వంటి మాదక వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని హెచ్చరించారు. గంజాయి సాగు, నిల్వ, రవాణా, విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే చట్టరీత్యా తీవ్ర చర్యలు ఉంటాయని, అలాంటి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా సిఫారసు చేస్తామని స్పష్టం చేశారు. సమాచారాన్ని అందించేందుకు వాట్సాప్ నంబర్ 8712659973, మహిళల రక్షణ కోసం షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712659953 ని సంప్రదించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

**క్రీడా పోటీలు -- బహుమతుల ప్రదానం:**

గత రెండు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ తుదిపోరులో వాగ్దేరి జట్టు విజేతగా నిలవగా, మాదాపూర్ జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. అలాగే పిల్లలకు నిర్వహించిన పెయింటింగ్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా నగదు బహుమతులు, ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ రూరల్ సీఐ సీహెచ్ రమేష్, మండల ఎస్ఐ ఇమ్రాన్ ఖాన్, వాగ్దేరి సర్పంచ్ జాదవ్ విజయ్ కుమార్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, పోలీసులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుపై ఈడీ, విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తాం:

**బీఆర్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

**దేవాలయాలకు వెళ్లడాన్ని క్షుద్రపూజలుగా చిత్రీకరించడం సరికాదు**




**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావుపై అవినీతి ఆరోపణలు చేస్తూ ఈడీ, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు బీఆర్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు మంచిర్యాల పట్టణంలోని కార్పొరేషన్ పరిధిలోని బైపాస్ రోడ్డులో ఉన్న ఎస్ కన్వెన్షన్‌లో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌కుమార్ ఆధ్వర్యంలో . శుక్రవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు తన ఆస్తులు, అప్పులు, తనపై వస్తున్న ఆరోపణలపై విసిరిన సవాల్ నేపథ్యంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. సమావేశానికి ముందు నడిపెల్లి విజిత్‌కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎమ్మెల్యేకు సంబంధించిన బ్యాంకు అప్పులు, ఆర్థిక లావాదేవీలు, వ్యాపార వ్యవహారాలపై వివరాలను మీడియాకు వివరించారు. ఎమ్మెల్యే బ్యాంకులకు చెల్లించినట్లు చెబుతున్న 444 కోట్ల రూపాయల అప్పులకు సంబంధించిన వివరాలను ప్రదర్శిస్తూ వాటికి సంబంధించిన ఆధారాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. కేవలం 500 రోజుల్లోనే 500 కోట్ల రూపాయలు ఎలా సంపాదించారో ప్రజలకు చెప్పాలని, భాగ్యనగర్ హోటల్స్, సాయినాథ్ ఎస్టేట్స్ లావాదేవీలపై పూర్తి వివరాలు వెల్లడించాలని విజిత్‌కుమార్ కోరారు. దాదాపు 470 కోట్ల రూపాయల అవినీతికి ఎమ్మెల్యే పాల్పడ్డారని ఆరోపించారు. అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ, 2018లో కంపెనీలు లేవని చెప్పిన వ్యక్తికి ఇప్పుడు వందల కోట్ల విలువైన ఆస్తులు, కంపెనీలు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. ఎమ్మెల్యేకు సంబంధించిన బ్యాంకు అకౌంట్ వివరాలు, ఆదాయపు పన్ను రిటర్నులు ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. 2005 నుంచే అప్పులు ఉన్నాయని చెప్పిన వ్యక్తి ఇంత తక్కువ కాలంలో వందల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించారో సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఎమ్మెల్యేపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు విచారణ చేపట్టడం లేదని ప్రశ్నించిన ఆయన, తమ పార్టీ తరఫున న్యాయపోరాటం చేయడంతో పాటు ఈడీ, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. జీవో 99 పేరుతో హైడ్రా చర్యలు చేపడుతున్న ప్రభుత్వం మంచిర్యాలలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా, చెరువులు, కొండల ఆక్రమణలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్దనే హోంశాఖ ఉన్నప్పటికీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఈ అంశాలు తెలియవా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. దేవాలయాలకు వెళ్లడాన్ని క్షుద్రపూజలుగా చిత్రీకరించడం సరికాదని అన్నారు. బ్యాంకులు సామాన్య ప్రజలకు రుణాలు మంజూరు చేసే సమయంలో కఠిన నిబంధనలు అమలు చేస్తాయని, అదే విధానం ప్రజాప్రతినిధుల విషయంలో ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. ఆస్తులు తాకట్టులో ఉన్నాయని చెబుతున్న నేపథ్యంలో మిగిలిన 140 కోట్ల రూపాయల వ్యవహారంపై కూడా పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగస్టు 15న ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

పంట మార్పిడి విధానాలతో రైతులకు నష్టం ఉండదు అందుబాటులోని నీటిని శాస్త్రీయంగా వినియోగించుకోవాలి

వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు






**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 7 ,(ప్రజాజ్యోతి ).**ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వన మహోత్సవం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, వ్యవసాయ రంగం, నీటి వినియోగం తదితర అంశాలపై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ద ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా 1 కోటి 6 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాల్లో పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని అవసరాలకు అనుగుణంగా శాస్త్రీయంగా వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని, ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, పంట మార్పిడి విధానాల అమలు ద్వారా రైతులు నష్టాలను నివారించడంతో పాటు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులకు పంటల వైవిధ్యంపై అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. భూగర్భ జలాల పెంపు కోసం చేపట్టిన పంట కుంటల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రైతులకు అందుబాటులో ఉన్న నీటి వనరులు, సాగు ప్రణాళికలపై స్పష్టమైన సమాచారం అందించేందుకు గ్రామ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశాల్లో రైతులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లాల వారీగా వర్షపాతం, పంటల సాగు, నీటి లభ్యత తదితర అంశాలను సమీక్షించారు.నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, సమావేశం అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడంతో పాటు నాటిన మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఆగస్టు 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామ స్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించి, రైతులకు నీటి వినియోగం, పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్ఓ రాథోడ్ రమేష్, డీఆర్డీఓ విజయలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, డీఈఓ భోజన్న, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించిన సూపర్వైజర్ శ్రీలేఖ



**దిలావర్ పూర్ , ఆగష్టు 7,( ప్రజాజ్యోతి ).** దిలావర్‌పూర్ మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీలేఖ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, శిశువుల ఆరోగ్యానికి ఎంతో కీలకమని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడమే వారోత్సవాల ఉద్దేశమన్నారు. పిల్లలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడం అవసరమని ఏఎన్ఎం పుష్ప సూచించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటివారం ఒకటో తేదీ నుంచి 8 తేదీ మధ్యలో తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటారని తెలిపారు ప్రెగ్నెన్సీ ఉమెన్స్‌గాని డెలివరీ అయిన తల్లులు గాని వాళ్ళకు ఏవిధంగా ఫుడ్ ఇవ్వాలి అనేది ఏ పదార్థాలు తింటే ఏ పండ్లు తింటే ఎలాంటి విటమిను లు దొరుకుతాయని తెలియచేయడానికి ఈ కార్యక్రమం జరుపుకుంటామని తెలిపారు. బాలామృతం ప్రాధాన్యత ను అంగన్వాడీ టీచర్ విజయ వివరించారు.

## కొత్తగా మంజూరు కాబోతున్న పింఛన్లపై వీడియో కాన్ఫరెన్స్

సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్



**దిలావర్ పూర్ , ఆగష్టు 7,( ప్రజాజ్యోతి ).**కొత్తగా మంజూరు కాబోతున్న విడో పింఛన్లు, ఒంటరి మహిళలు, వికలాంగులు, కల్లుగీత కార్మికులు, బోదకాలు మరియు హెచ్ఐవి మరియు డయాలసిస్ కు సంబంధించిన మొదలగు చేయూత పెన్షన్స్ గురించి ఈరోజు సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ తీసుకోవడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు ముస్కు సునీత చైతన్య మండల సమైక్య అధ్యక్షురాలు ఎంపీడీఓ అరుణ రాణి ఎంపీవో గోవర్ధన్ , ఏపీఎం అడ్డిగ భోసు ఆర్ ఐ సీనియర్ అసిస్టెంట్ ఎంపీడీఓ ఆఫీస్,సీసీ లు పోశెట్టి, శ్రీనివాస్, ముత్యం, మహేష్ ఎమ్మెస్ అకౌంటెంట్, గంగాధర్ డేటా ఎంట్రీ ఆపరేటర్, పంచాయతీ సెక్రెటరీలు మరియు వివోఏలు అందరూ హాజరు కావడం జరిగింది.

## అంగరంగ వైభవంగా మహాలక్ష్మి పండగ

**వేలాదిగా మొక్కులు తీర్చు కున్న భక్తులు**

**ఆకట్టుకున్న పోతరాజుల నృత్య విన్యాసాలు**



**ఖానాపూర్ ఆగస్టు 7( ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్ట ణంలోని శివాజీ నగర్ లో గల మహాలక్ష్మి అమ్మవారి పండగ వేడు కలు శుక్ర వారం తిమ్మాపూర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు ఉదయం నుంచి ఆలయంలో మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకం అర్చనలతో పాటు హోమ కార్యక్రమం నిర్వహించగా ఆలయ కమిటీ అధ్యక్షులు బక్క శెట్టి రమ లక్ష్మణ్ తో పాటు పలు జంటలు హోమ కార్యక్రమాల్లో పాల్గొనగా పురోహితులు సంతోష్ శర్మ పిస్పాటి రేవంత్ శర్మ తిరునగరి నందకిషోర్ ఆచార్య గౌతమ్ శర్మ ఆదినారాయణ శర్మలు పూజలు నిర్వహించారు ఉదయం నుంచి వందలాదిగా భక్తులు పాల్గొని అమ్మవారి ప్రత్యేక అలంకరణతో ఉన్న అమ్మ ను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమాన్ని వీడిసి అధ్యక్షులు బిసి రాజన్న కార్యదర్శి ద్యావతి రాజేశ్వర్ కారింగుల రాములు సుమన్ బక్క శెట్టి కిషోర్ రెండోవార్డ్ కౌన్సిలర్ తాళ్లపల్లి రాజా గంగన్న సందీప్ ధాత్రిక రాము మనోజ్ జలంధర్ గౌడ్ లతోపాటు ఆలయ కమిటీ మహిళా సంఘం శివాజీ నగర్ యువజన సంఘ సభ్యులు పట్టణంలోని ప్రముఖులు అమ్మవారి దర్శనాన్ని చేసుకున్నా రు మధ్యాహ్నం రెండు గంటలకు తిమ్మాపూర్ నుండి అమ్మవారికి ఓడిబియ్యాన్ని భాజా భజంత్రీలతో మేళ తాళాలతో పోతరాజుల నృత్యాలతో గ్రామ దేవత ఆవరించిన సత్తవ్వ కుయ్య పద్మ తో పాటు పలువురిని ఎదుర్కొని ఆలయంలో అమ్మవారి ప్రత్యేక దర్శనం కావించి గ్రామానికి సంబంధించిన పాడి పంటలు పశు సంక్షేమ విషయాలను తెలియజేశారు అనంతరం కుల సంఘాల వారిగా అమ్మవారికి ప్రతి ఏటా జరిగే బలి కార్యక్రమాన్ని కవించారు సాయంత్రం జరిగిన ప్రక్రియ గ్రామ దేవత పూజలు ద్యావతి కులాలకు చెందిన వ్యక్తులచే బలిహోర కార్యక్రమాన్ని నిర్వహించి ఇందులో గ్రామానికి చెందిన రజకులు ఎస్ లింగన్నశంకర్ బృందం జరిపింది

## విద్యార్థుల రికార్డులను ఆహార పదార్థాలను పరిశీలించిన తహసిల్దార్



**దిలావర్ పూర్ , ఆగష్టు 7,( ప్రజాజ్యోతి ).** దిలావర్‌పూర్ బీసీ బాలుర వసతి గృహాన్ని తహశీల్దార్ ఎజాజ్ హమ్మద్ ఖాన్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల రికార్డులు, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించారు వర్షాకాలం కాబట్టి ఆహారం పైన దోమలు ఈగలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు . వసతి గృహంలోని లైటింగ్, కిటికీలకు జాలీలు,నీరు, మరుగుదొడ్లు, వంట సామగ్రి తదితర సౌకర్యాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని, నాణ్యమైన శుభ్రమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు.

## రోడ్డున పడ్డ భూభారతి, కంప్యూటర్ ఆపరేటర్ల భవిష్యత్తు

**– బిఆర్ఎస్ నాయకుడు రమేష్ బత్తుల**




**సోనాల, ఆగష్టు 7 ( ప్రజాజ్యోతి ):** ఎన్నో సంవత్సరాలుగా భూభారతి, అదేవిధంగా కంప్యూటర్ ఆపరేటర్లు చాలీచాలని జీతంతో సంవత్సరాల తరబడి సేవలు అందించినందుకు గాను కానుకగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఒక్క మాట చెప్పకుండా తొలగించి రాష్ట్రంలో 1500 కుటుంబాలను రోడ్డుపాలు చేసిందని, ఇప్పుడు ఆ కుటుంబాల పరిస్థితి ఏంటని, వాళ్లు ఏ పని చేసుకుని బ్రతకాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వారిని ఏదావిధిగా కొనసాగించాలని లేనిపక్షంలో వారితో కలిసి పోరాడుతామని బి ఆర్ ఎస్ నాయకులు రమేష్ బత్తుల తెలియజేసారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలుతీసుకుంటాం.

ఎంపీవో గోవర్ధన్



**దిలావర్ పూర్ , ఆగష్టు 7,( ప్రజాజ్యోతి ).** దిలావర్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలుపై అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం వ్యాపారులకు ప్రత్యేక నోటీసులు జారీ చేశారు. ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, 100 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ లేదా పివిసి బ్యానర్లు టీ పార్సిల్ కు వాడే పేపర్స్ మిగితా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీవో గోవర్ధన్, ఈవో మహేందర్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ తనిఖీల్లో పట్టుబడ్డ వ్యక్తుల బైండోవర్




**ఖానాపూర్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి )**నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని ఖానాపూర్ తర్లపాడు గ్రామాల మధ్య ఎక్సైజ్ అధికారుల వాహన తనిఖీలలో అక్రమంగా తరలిస్తున్న గుడుంబా సారా వ్యక్తులను శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు ఈ మేరకు ఆ వ్యక్తిని ఖానాపూర్ తహసిల్దార్ సుజాత రెడ్డి సమక్షంలో బైండోవర్ చేశారు ద్విచక్ర వాహనంపై ఐదు లీటర్ల గుడుంబాను తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని, బైక్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసిన ఎక్సైజ్ అధికారులు ఖానాపూర్ పట్టణంలో అల్లపు శైలజ అనే మహిళ వద్ద 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి గుడుంబా కేసులలో నిందితులైన ఆరుగురిని అదుపులోకి తీసుకొని బైండోవర్ చేసిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు

## మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

ముున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు సన్మానం





**ఖానాపూర్ ఆగస్టు 7 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ లో గల శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి పండగ సందర్భంగా శుక్రవారం పూజా కార్యక్రమాలను పండితులు సంతోష్ శర్మ రేవంత్ శర్మ గౌతమ్ శర్మ ఆదినారాయణ శర్మలతో పాటు తిరునగరి నంద కిషోర్ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించగా పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ అంకం మౌనిక మహేందర్ దంపతులు దర్శనం చేసుకోగా వారిని ఆలయ కమిటీ తరఫున సన్మానం చేశారు మాజీ మున్సిపల్ చైర్మన్లు రాజుర సత్యం అంకం రాజేందర్ పట్టణ అధ్యక్షులు గౌర్రె గంగాధర్ ద్యావతి రాజేశ్వర్ బక్క శెట్టి లక్ష్మణ్, కిషోర్ కారింగుల రాములు సంకీర్తన సుమన్ రెండో వార్డ్ కౌన్సిలర్ దంపతులు తాళ్లపల్లి సునీత రాజ గంగన్న బిసి రాజన్న సిరిపురం నాగరాజు ఆర్యవైశ్య నాయకులు గోలి పద్మజ శ్రీనివాస్ అక్షింతల ప్రభాకర్ భార్గవి అశోక్ రెడ్డి కొత్తపల్లి సురేష్ కొండడి గంగారావు అనంతరం పైడిపల్లి ఉమా రవీందర్రావు దంపతులు మాజీ ఏపీపీఎస్ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపి అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు ఆడ ఆషాఢ మాసం ముగింపు దశకు రావడంతో ఆయా గ్రామాల్లో పొలిమేర దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకుంటున్నారు

## నేతన్నను కాపాడుకుందాం.. చేనేతను బతికించుకుందాం.. చేనేత దినోత్సవం సందర్భంగా వంశీకృష్ణ నేత పిలుపు




**మామడ ఆగస్టు 8 ( ప్రజా జ్యోతి)** మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటుతున్న చేనేత కళాకారులందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలను ఎలిగేటి వంశీకృష్ణ నేత తెలిపారు. చేనేత రంగం అభివృద్ధికి, నేతన్నల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని మన మోడీ ఆదేశాన్ని ప్రతి ఒక్కరం పాటించాలని స్వదేశీ వస్తువులను వాడాలని అలాగే జాతికి బట్ట నేసే చేతులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా చేనేత రంగాన్ని ఆదుకోవాలని.. నేతన్నకు భరోసా కల్పించాలని.. చేనేతకు పునర్వైభవం తీసుకు రావాలని ఎలిగేటి వంశీకృష్ణ నేత పిలుపునిచ్చారు. నేతన్నను కాపాడుకుందాం.. చేనేతను బతికించుకుందాం అని ఎలిగేటి వంశీకృష్ణ నేత సోషల్ మీడియా మాధ్యమంగా శుభాకాంక్షలను పంచుకున్నారు.

## లైంగిక వేధింపుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-- చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్**



**నేరడిగొండ ఆగస్ట్07 ( ప్రజా జ్యోతి ):**మండలంలోని పలు పాఠశాలల్లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోక్సో చట్టం, లైంగిక వేధింపుల నివారణపై శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కేజీబీవీ నేరడిగొండ, జెడ్పీఎస్ఎస్ కుమారి వడూర్ పాఠశాలల్లో జరిగిన ఈ కార్యక్రమాలలో విద్యార్థులకు బాలల హక్కులు, భద్రతపై నిపుణులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్, మిషన్ శక్తి ఆర్థిక అక్షరాస్యత నిపుణులు నిఖిల్ మాట్లాడుతూ... పోక్సో చట్టం యొక్క ముఖ్య ఉద్దేశాలు, బాలబాలికల ప్రాథమిక హక్కులను విద్యార్థులకు వివరించారు. గుడ్ టచ్ (సురక్షిత స్పర్శ), బ్యాడ్ టచ్ (అసురక్షిత స్పర్శ)ల మధ్య తేడాను గుర్తిస్తూ, ఎలాంటి లైంగిక లేదా మానసిక వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. అత్యవసర సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. పిల్లల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. అలాగే, విద్యార్థులు స్మార్ట్‌ఫోన్లు, అంతర్జాలానికి (ఇంటర్నెట్)కి దూరంగా ఉంటూ చదువుపైనే పూర్తి శ్రద్ధ వహించాలని కోరారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులు ఎటువంటి భయాందోళనలు లేకుండా ధైర్యంగా చదువుకోవాలని, పాఠశాల లో లేదా బయట ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే ఉపాధ్యా యుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంఆర్ బియ్యం డెలివరీలను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు**



**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):** జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) బియ్యం డెలివరీలను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను, రైస్ మిల్లర్లను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్‌లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, ఏసీఎస్ వోలు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, జిల్లాలో సీఎంఆర్ డెలివరీల్లో వెనుకబడిన రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశాను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్య సాధనలో వెనుకబడిన రైస్ మిల్లర్లు సీఎంఆర్ బియ్యం డెలివరీలను వేగవంతం చేసి, నిర్దేశిత కార్యాచరణ ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. సీఎంఆర్ డెలివరీల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు రైస్ మిల్లర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సీఎంఆర్ బియ్యం డెలివరీల ను పూర్తి చేసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉడుంపూర్ పోడు సాగు సమస్యపై ఐడీఓసీలో అధికారుల సమన్వయ సమావేశం

**చట్టబద్ధమైన పరిష్కారానికి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు**

**జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించిన జిల్లా ఎస్పీ**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 7 ,( ప్రజాజ్యోతి )** కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామంలో పోడు సాగుకు సంబంధించి నెలకొన్న సమస్యపై శుక్రవారం నిర్మల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ( ఐడిఓసి )లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల అటవీ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఉడుంపూర్ గ్రామస్తులు పోడు సాగు విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలు, అటవీ భూములకు సంబంధించిన అంశాలు, ఇటీవల గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకుని, సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, మాట్లాడుతూ, పోడు సాగు సమస్య కారణంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను శాంతియుతంగా, చట్టబద్ధమైన మార్గంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆవేశానికి లోనై చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. పోడు సాగు, అటవీ భూములకు సంబంధించిన అంశాల్లో రెవెన్యూ, అటవీ, పోలీస్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వ నిబంధనలు మరియు చట్టపరమైన విధివిధా నాలకు అనుగుణంగా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో చర్చించారు. అదేవిధంగా గ్రామంలో శాంతిభద్రతల కు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని, రహదారులపై రాకపోకలకు అంతరాయం కలిగించవద్దని జిల్లా ఎస్పీ సూచించారు. పోడు సాగు అంశంపై ఎలాంటి అపోహలు, వదంతులకు తావివ్వకుండా సంయమనం పాటించాలని, నిర్ధారణలేని సమాచారాన్ని నమ్మవద్దని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సహకరిస్తుందని, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఉడుంపూర్ గ్రామంలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష రంగంలో ఆర్జీయూకేటీ బాసర పూర్వ విద్యార్థిని 'అనూహ్య ప్రతిభ

**విక్రమ్ -1 ప్రయోగంలో కీలక బాధ్యతలు**

**అనూహ్య ను అభినందించిన ఆర్జీయూకేటీ విసి**

**బాసర ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)** భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ ఆర్బిటల్ లాంచ్ వెహికల్ "విక్రమ్-1" (మిషన్ ఆగమనం) విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిన చారిత్రాత్మక ఘట్టంలో "రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ - ట్రిపులైటీ బాసర" పూర్వ విద్యార్థిని "అలుగోజు అనూహ్య" విశేష ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయంతో పాటు తెలంగాణ రాష్ట్రానికి విశేష ఖ్యాతిని తీసుకువచ్చారు. ప్రముఖ 'స్కైరూట్ ఏరోస్పేస్' సంస్థలో సాంకేతిక విభాగానికి చెందిన ఇంజినీర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అనూహ్య, ఈ ప్రతిష్టాత్మక మిషన్ ప్రయోగానికి అవసరమైన కీలకమైన సాంకేతిక అనుసంధాన వ్యవస్థల నిర్వహణలో ప్రధాన భూమిక పోషించారు.

**కష్టాలను జయించి అంతరిక్ష శిఖరాలకు**

కరీంనగర్లో ప్రాథమిక విద్యనభ్యసించి, 2018--2024 మధ్య కాలంలో ఆర్జీయూకేటీ బాసరలో బీటెక్ పూర్తి చేసిన అనూహ్య ప్రయాణం ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకం. ఒక సాధారణ వ్యవసాయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన అనూహ్య తల్లి, "శ్రీమతి అలుగోజు లతాశ్రీ", ఒంటరి మహిళగా వ్యవసాయ పనులు చేస్తూ, ఎన్నో కష్టనష్టాలను భరిస్తూ తన పిల్లలను ఉన్నత చదువులు చదివించారు. తల్లి పడిన త్యాగాలు, అందించిన ప్రోత్సాహమే నేడు అనూహ్యను దేశం గర్వించే స్థాయికి చేర్చాయి. ఇదే విశ్వవిద్యాలయానికి చెందిన ఆమె సోదరుడు 'అలుగోజు ఆదిత్య (171255)' కూడా (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్) విద్య, రోబోటిక్స్,



కృత్రిమ మేధస్సు రంగాల్లో శిక్షణనిస్తూ భవిష్యత్ తరాల విద్యార్థులను శాస్త్రవేత్తలుగా, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యంలో భాగస్వాములవుతున్నారు. ఒకే ఇంట్లో తల్లి కష్టానికి ప్రతిరూపాలుగా ఇద్దరు పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించడం విశేషం.

**విశ్వవిద్యాలయ యంత్రాంగం అభినందనలు**

ఈ సందర్భంగా ఆర్జీయూకేటీ బాసర వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ అనూహ్య సాధించిన విజయాన్ని ప్రత్యేకంగా అభినందించారు."గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉన్నతికి పెద్దపీట వేస్తూ, వారిని అంతర్జాతీయ స్థాయి ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దడమే మా విశ్వవిద్యాలయ ప్రధాన లక్ష్యం. అనూహ్య సాధించిన ఈ అసాధారణ విజయం నేడు వేలాది మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుంది. తమ హయాంలో సాంకేతిక విద్యను నూతన శిఖరాలకు తీసుకెళ్తూ, భవిష్యత్ దేశ నిర్మాతలైన విద్యార్థులను తయారు చేయడానికి ఆర్జీయూకేటీ బాసర అహర్నిశలు శ్రమిస్తోందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, వైస్ ఛాన్సలర్,




ఆర్జీయూకేటీ బాసర అలాగే విశ్వవిద్యాలయ ఓ.ఎస్.డి. ప్రొఫెసర్ ఇ. మురళీదర్శన్‌లి, అసోసియేట్ డీన్లు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, ఇతర అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థులు అనూహ్య అలుగోజుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటం

## మంచిర్యాల జిల్లాలో ఆటో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం

### జిల్లా ఐక్య కార్యాచరణ సమితి ఏర్పాటు

**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆటో మరియు యాప్ ఆధారిత సంఘాల జేఏసీ ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని న్యూ డెమోక్రసీ హాల్‌లో శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని అన్ని ఆటో యూనియన్ సంఘాల జిల్లా అధ్యక్షులు, నాయకులతో ఆటో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంను నిర్వహించారు. జిల్లాలోని ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం, రాష్ట్ర జేఏసీ చేపట్టనున్న ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేయడం, అన్ని ఆటో సంఘాలను ఒకే వేదికపైకి తీసుకురావడం లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆటో జేఏసీ ఆటో కార్మికుల కోసం తీసుకుంటున్న న్యాయమైన డిమాండ్లు, తీర్మానాలను మంచిర్యాల జిల్లాలో అమలు చేస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని ఆటో డ్రైవర్లు, యూనియన్ నాయకులను ఒకే తాటిపైకి తీసుకువచ్చి ఐక్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర జేఏసీ నిర్ణయాలను ప్రతి మండలం, పట్టణం, ఆటో అడ్డాకు చేరవేసి ప్రతి కార్మికుడిని ఉద్యమాల్లో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు . ఈ సమావేశంలో కార్యక్రమాల నిర్వహణ కోసం లిజిల్లా ఆటో ఐక్య కార్యాచరణ సమితి (ఐకాస) ను ఆరుగురు సభ్యులతో ఏర్పాటు చేశారు. ఐకాస సభ్యులుగా పొట్ట మధుకర్, చెల్ల విక్రమ్, సుద్దాల రాజు, కట్ట రామ్‌కుమార్, తగరం శ్రీనివాస్, ఎండీ హబీబ్‌లను ప్రకటించారు. రాష్ట్ర జేఏసీ తీసుకునే నిర్ణయాలు, ఉద్యమ కార్యక్రమాలను జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, ఆటో అడ్డాల వరకు తీసుకెళ్లి ప్రతి కార్మికుడు, నాయకుడికి సమాచారం అందేలా కార్యాచరణ రూపొందించి అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల



విజయవంతానికి జిల్లా, మండల, పట్టణ, అడ్డాల నాయకులు పూర్తి సహకారం అందించాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా రానున్న కార్యక్రమాలను కూడా ప్రకటించారు. ఆగస్టు 13, 2026న హైదరాబాద్‌లోని సుందరయ్య భవన్లో రాష్ట్ర, జిల్లా స్థాయి ఆటో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఆగస్టు 17, 2026న తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టర్లకు ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్లపై వినతిపత్రాలు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు . ఈ అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పొట్ట మధుకర్ (జిల్లా అధ్యక్షులు, రిజి. నెం. 246/2021), చెల్ల విక్రమ్ (బీఎంఎస్ జిల్లా అధ్యక్షులు), తూముల నరేష్ (ఏఆర్‌డబ్ల్యూఏ జిల్లా అధ్యక్షులు), కట్ట రామ్‌కుమార్ (జేఏసీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు), నరెడ్ల శ్రీనివాస్ (హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు)తో పాటు జిల్లా కమిటీ, మండల కమిటీ, పట్టణ కమిటీ నాయకులు, వివిధ ఆటో అడ్డాల సభ్యులు, ఆటో డ్రైవర్లు, కార్మికులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వింధ్యా పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**సారంగాపూర్, ఆగస్టు 7, ప్రజా జ్యోతి** మండలంలోని వింధ్యా పాఠశాలలో ఆషాఢమాసాన్ని పురస్కరించుకుని బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామీణ సంస్కృతి, తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి, సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖశాంతు లతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రమేష్, ప్రిన్సిపల్ కె. నవీన్ కుమార్, శ్రీరాం, శ్రీనివాస్, సాయినాథ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీలత, పల్లవి, సుమన్య, లావణ్య, సంధ్యారాణి, స్రవంతి, సులోచన, గౌతమి, దివ్య, సౌజన్య, పావని, ప్రేరణ, శరణ్య, జ్యోతి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పోషకులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

# జీఎం (ఎస్టేట్స్)గా బాధ్యతలు స్వీకరించిన జి.ఎస్. గోపాల రాజుకు ఘన సన్మానం

**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కాంగ్రెస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో జీఎం (ఎస్టేట్స్)గా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించిన జి.ఎస్. గోపాల రాజుకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, జి.ఎస్. గోపాల రాజు సింగరేణి సంస్థ అభివృద్ధికి విశేష సేవలు అందించారని, కొత్త బాధ్యతల్లోనూ సమర్థవంతంగా పనిచేసి సంస్థకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంగ్రెస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అమీర్ శెట్టి నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ వి.వి. రావు, జనరల్ సెక్రటరీ నల్లపూరి రమేష్, కార్పొరేట్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గోలి వెంకటేశ్వర్లు, డీజీఎం, సి.హెచ్. శ్రీనివాస్ (ఎస్ఓఎం--ఎన్విరాన్‌మెంట్), ఈ. లింగమూర్తి (అడిషనల్ మేనేజర్--కార్పొరేట్ సర్వే), పి. తిరుపతి (మేనేజర్--ఎన్విరాన్‌మెంట్), చిందం శ్రీనివాస్ (అడిషనల్ మేనేజర్), హరి ప్రసాద్ (డిప్యూటీ సూపరింటెండెంట్--జియాలజీ విభాగం), టి. శంకర్ (అడిషనల్ మేనేజర్), వి. సుమన్ (డిప్యూటీ సూపరింటెం డెంట్--ఎన్విరాన్‌మెంట్), ఏ. రవికుమార్ (డిప్యూటీ మేనేజర్--ఆర్ఎండీ), ఏ. వెంకటేశ్వర్లు (జూనియర్ టెక్నికల్ ఆఫీసర్--మెకానికల్)తో పాటు పలువురు ఉద్యోగులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.సింగరేణి కాలరీస్ కాంగ్రెస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ ఆధ్వ ర్యంలో జీఎం (ఎస్టేట్స్)గా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించిన శ్రీ జి.ఎస్. గోపాల రాజుకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, జి.ఎస్. గోపాల రాజు సింగరేణి సంస్థ అభివృద్ధికి విశేష సేవలు అందించారని, కొత్త బాధ్యతల్లోనూ సమర్థవంతంగా పనిచేసి సంస్థకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంగ్రెస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అమీర్ శెట్టి నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ వి.వి. రావు, జనరల్ సెక్రటరీ



నల్లపూరి రమేష్, కార్పొరేట్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గోలి వెంకటేశ్వర్లు, డీజీఎం, సి.హెచ్. శ్రీనివాస్ (ఎస్ఓఎం--ఎన్విరాన్‌మెంట్), ఈ. లింగమూర్తి (అడిషనల్ మేనేజర్--కార్పొరేట్ సర్వే), పి. తిరుపతి (మేనేజర్--ఎన్విరాన్‌మెంట్), చిందం శ్రీనివాస్ (అడిషనల్ మేనేజర్), హరి ప్రసాద్ (డిప్యూటీ సూపరింటెండెంట్--జియాలజీ విభాగం), టి. శంకర్ (అడిషనల్ మేనేజర్), వి. సుమన్ (డిప్యూటీ సూపరింటెండెంట్--ఎన్విరాన్ మెంట్), ఏ. రవికుమార్ (డిప్యూటీ మేనేజర్--ఆర్ఎండీ), ఏ. వెంకటేశ్వర్లు (జూనియర్ టెక్నికల్ ఆఫీసర్--మెకానికల్)తో పాటు పలువురు ఉద్యోగులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంతో తక్కువ నీటి అవసరమున్న పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

**రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**వానాకాలం సాగు, వన మహోత్సవం, సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువులు, స్మార్ట్ రేషన్ కార్డుల అమలుపై రాష్ట్ర స్థాయి సమీక్ష**





**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):**ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరంతో అధిక దిగుబడినిచ్చే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వానాకాలం సాగు, వన మహోత్సవం, సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువులు, తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నందున రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని, అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాల వారీగా మూడు జిల్లాల్లో అధిక వర్షపాతం, 21 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, తొమ్మిది జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని, మండలాల వారీగా 126 మండలాల్లో అధిక, 282 మండలాల్లో సాధారణ, 205 మండలాల్లో లోటు, ఎనిమిది మండలాల్లో భారీ లోటు వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. భూగర్భ జలాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ సాగునీటి నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో సాధారణ వానాకాలం సాగు విస్తీర్ణం ఒక కోటి 32 లక్షల 38 వేల 714 ఎకరాలు కాగా, తుది సాగు విస్తీర్ణం ఒక కోటి ఎనిమిది లక్షల 22 వేల 389 ఎకరాలుగా ఉన్నాయి. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 99.81 లక్షల ఎకరాల్లో పంటల సాగు పూర్తయిందని, ఇందులో పత్తి 47.25 లక్షల ఎకరాలు, పప్పుధాన్యాలు 6.14 లక్షల ఎకరాలు, నూనెగింజలు 3.76 లక్షల ఎకరాలు, చెరుకు 38,149 ఎకరాలు, కూరగాయలు 43,802 ఎకరాల్లో సాగవుతున్నాయని తెలిపారు. జూలైలో నిర్వహించిన విత్తన మేళాల ద్వారా 3,116 మంది రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేశారని, గోదావరి, కృష్ణా బేసిన్ ప్రాజెక్టుల నుంచి సాగునీటి విడుదలకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు వివరించారు. వన మహోత్సవం--2026 కింద రాష్ట్రవ్యాప్తంగా 16.06 కోట్ల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించగా ఇప్పటివరకు 6.28 కోట్ల మొక్కలు నాటడం, పంపిణీ చేయడం ద్వారా 39 శాతం పురోగతి సాధించినట్లు మంత్రి తెలిపారు. నర్సరీల్లో 16.29 కోట్ల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని, రహదారుల వెంట, కాలువ కట్టలు, చెరువుల గట్లు, వ్యవసాయ భూముల కట్టల వెంట మొక్కలు నాటేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను తప్పనిసరిగా టీజీఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో జియో ట్యాగింగ్ చేసి, వాటి మనుగడను నిరంతరం నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 13,046 క్షేత్ర చెరువుల నిర్మాణ లక్ష్యాన్ని ఈ నెల 15 నాటికి ప్రారంభించి పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. "ఒకే చెరువు--ఆరు రకాల జీవనోపాధులు" అనే భావనతో నీటిపారుదల, చేపల పెంపకం, పాడి పరిశ్రమ, కూరగాయల సాగు, పశుగ్రాస అభివృద్ధి, సేంద్రీయ ఎరువుల తయారీ వంటి కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేసి మహిళా రైతుల ఆదాయాన్ని పెంచాలని సూచించారు. పౌర సరఫరాల వ్యవస్థను మరింత పారదర్శకంగా, భద్రతాయుతంగా మార్చేందుకు తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం ప్రవేశపెడుతోందని మంత్రి తెలిపారు. డిజిటల్ సంతకం, హోలోగ్రామ్, వాటర్‌మార్క్, ఎన్‌క్రిప్టెడ్ క్యూ.ఆర్. కోడ్, యూ.వీ. లోగో వంటి ఆధునిక భద్రతా ఫీచర్లతో కార్డులను రూపొందించామని చెప్పారు. రాష్ట్రంలో ఒక కోటి ఆరు లక్షల 20 వేల 92 రేషన్ కార్డుల ద్వారా మూడు కోట్ల 42 లక్షల 57 వేల 109 మంది లబ్ధిదారులకు ప్రతి నెల 2.16 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ జరుగుతోందని, అదనంగా 16 లక్షల 32 వేల 810 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు .వర్షపాతం, భూగర్భ జలాలు, పంటల సాగు, విత్తనాల లభ్యత, సాగునీటి పరిస్థితులను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు ప్రతి మొక్కను జియో ట్యాగింగ్ చేసి మనుగడను పర్యవేక్షించాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. అలాగే సమగ్ర వ్యవసాయ క్షేత్ర చెరువుల పనులను వేగవంతం చేసి, తెలంగాణ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శాంతారామ్, జిల్లా అటవీ అధికారి కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మొహమ్మద్ విలాయత్ అలీతో కలిసి సమీక్షలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో వానాకాలం సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగు, వన మహోత్సవం, పంట కుంటల నిర్మాణం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. లోటు వర్షపాతం పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించి పంటల మార్పును ప్రోత్సహించాలని, శాఖల మధ్య సమన్వయంతో వన మహోత్సవం లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని, పంట కుంటల నిర్మాణం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్‌టిపిపిలో బహుళ-శాఖల మాక్ డ్రిల్ విజయవంతం



**జైపూర్, ఆగస్టు 7: ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్‌టిపిపి)లో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం వార్షిక బహుళ-శాఖల మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు. పరిపాలనా భవనంలో అధికారులను బందీలుగా తీసుకున్న కల్పిత పరిస్థితిపై నిర్వహించిన విన్యాసంలో సీఐఎస్ఎఫ్, తెలంగాణ పోలీసు, ఎస్‌డీఆర్ఎఫ్, ఎస్‌సీసీఎల్ రెస్క్యూ, ఫైర్ అండ్ సేఫ్టీ బృందాలు సమన్వయంతో స్పందించాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్‌టిపిపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్. చిరంజీవి మాట్లాడుతూ, ఇటువంటి మాక్ డ్రిల్లులు అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు.

## నేడు సారంగాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**సారంగాపూర్, ఆగస్టు 8:ప్రజా జ్యోతి** సారంగాపూర్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపట్టనున్న నేపథ్యంలో శనివారం (08-08-2026) ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.సారంగాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే అన్ని గ్రామాల్లో ఈ సమయంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

## తప్పుడు జనన ధ్రువీకరణ పత్రం.. కార్యదర్శి సస్పెండ్

**కంప్యూటర్ ఆపరేటర్ తొలగింపు.. కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, ఆగస్టు 7 ప్రజా జ్యోతి** తప్పుడు జనన ధ్రువీకరణ పత్రం జారీ చేసిన సిర్పూర్(టి) గ్రామపంచాయతీ కార్యదర్శి పైనీ తిరుపతిని సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. తప్పుడు నమోదు ప్రక్రియలో బాధ్యత వహించిన కంప్యూటర్ ఆపరేటర్ నీలేష్‌ను విధుల నుంచి తొలగించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విచారణలో జనన, మరణాల నమోదు చట్టం--1969 నిబంధనలను ఉల్లంఘిస్తూ కార్యదర్శి విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహించినట్లు తేలిందన్నారు. పొన్నం శ్రీనిధి జనన వివరాలు రిజిస్టర్‌లో నమోదు కాకపోయినా, దరఖాస్తు స్వీకరించకపోవడం తో పాటు ఎలాంటి ఆధార పత్రాలను పరిశీలించకుండానే యూనిఫైడ్ బర్త్ అండ్ డెత్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరణ పత్రం జారీ చేసినట్లు విచారణలో వెల్లడైందన్నారు. నిబంధనల ఉల్లంఘనను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు అందించే సేవలు పారదర్శకంగా, చట్టబద్ధంగా ఉండాలని, ప్రతి దరఖాస్తును ఆధారాలు, రికార్డుల పరిశీలన అనంతరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# మండల్ సిఫారసులు పూర్తిగా అమలు చేయాలి

### మంచిర్యాల జిల్లా బీసీ సంఘాల నాయకులు
### జిల్లా కేంద్రంలో ఘనంగా మండల్ దివస్ వేడుకలు

**మంచిర్యాల, 7, ఆగస్టు (ప్రజాజ్యోతి):**దేశంలో మెజార్టీ వర్గమైన బీసీల అభ్యున్నతి కోసం మండల్ కమిషన్ సిఫారసులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వివిధ మంచిర్యాల జిల్లా బీసీ సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంచిర్యాలలోని పూలే భవన్‌లో మండల్ దివస్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని విశ్వనాథ ప్రతాప్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1990 ఆగస్టు 7న అప్పటి ప్రధాని విశ్వనాథ ప్రతాప్ సింగ్ మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేసి దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. మండల్ కమిషన్ మొత్తం 33 సిఫారసులు చేసినప్పటికీ, ఇప్పటివరకు కేవలం రెండు మాత్రమే అమలులో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిగిలిన అన్ని సిఫారసులను కూడా కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కులగణన విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని ఆరోపించిన వారు, శాస్త్రీయ విధానంలో కులగణన చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కులానికి ప్రత్యేక కోడ్ లేదా సంఖ్య కేటాయించడం ద్వారా మాత్రమే ఖచ్చితమైన గణాంకాలు సేకరించవచ్చని పేర్కొన్నారు. కులగణనను త్వరితగతిన పూర్తి చేసి,



జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఇప్పటికీ కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని పేర్కొన్న నాయకులు, ఆ బిల్లుకు వెంటనే ఆమోదం తెలిపి రాజ్యాంగ పరిరక్షణ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలోని మెజార్టీ వర్గాలకు సామాజిక న్యాయం, సమాన హక్కులు కల్పించేందుకు పాలకులు ముందుకు రావాలని కోరారు. మండల్ కమిషన్, మాజీ ప్రధాని విశ్వనాథ ప్రతాప్ సింగ్ ఆశయాల స్ఫూర్తితో తెలంగాణలో బీసీ ఉద్యమాన్ని మరింత సమరశీలంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ మేధావుల ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, సామాజిక ఉద్యమకారులు మోతె రామదాసు, కైలాసం, రవూఫ్, పాటి రాజు, బుస్స యాదగిరి, లతీఫ్, అన్నం రమేష్, వేముల అశోక్, తాడూరి పోచన్న తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్లను పక్కనపెట్టి.. కొత్తవారికి పదవులా?

### న్యాయం కోసమే గాంధీభవన్‌కు వెళ్లాం.. తిరుగుబాటు కాదు
### పార్టీ కోసం కష్టపడ్డ వారికి దక్కని ప్రాధాన్యం
### పదవుల పంపకాల్లో వివక్షపై సీనియర్ల ఆవేదన

**ఆసిఫాబాద్, ఆగస్టు 7 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి జెండా మోసి.. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన సీనియర్ నాయకుల్లో అసంతృప్తి రాజుకుంటోంది. పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేసిన తమను పక్కనపెట్టి.. ఇటీవల పార్టీలోకి వచ్చిన కొత్తవారికే పదవులు కట్టబెడుతున్నారని పలువురు సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పదవుల పంపకాల్లో తమకు జరుగుతున్న అన్యాయాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లేందుకే హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు వెళ్లామని.. అది పార్టీపై తిరుగుబాటు కాదని స్పష్టం చేశారు.

**పదవుల పంపకాల్లో అన్యాయమే..**

జిల్లాలో ఇటీవల చేపట్టిన పార్టీ పదవుల నియామకాల్లో సీనియర్లకు తగిన ప్రాధాన్యం దక్కలేదని నాయకులు ఆరోపించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవుల నుంచి డీసీసీ కార్యవర్గం వరకు ఇదే పరిస్థితి నెలకొందన్నారు. డీసీసీ కార్యవర్గంలో ఆరుగురు వైస్ ప్రెసిడెంట్లలో ఇద్దరికి మాత్రమే సీనియర్లకు అవకాశం కల్పించి.. మిగిలిన నాలుగు పదవులను కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి కట్టబెట్టారని పేర్కొన్నారు. సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, స్పోక్స్‌పర్సన్ల నియామకాల్లోనూ సీనియర్లకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని వాపోయారు.

**మండల స్థాయిలోనూ అదే తీరు**

మండల కమిటీల నియామకాల్లోనూ ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న నాయకులకు సముచిత స్థానం కల్పించలేదని సీనియర్లు పేర్కొన్నారు. కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన కార్యకర్తలను విస్మరించడం వల్ల క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి పెరుగుతోందన్నారు. సీనియర్, జూనియర్ అనే తేడాలు లేకుండా పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

**స్పందన లేకే.. గాంధీభవన్‌కు**

తమ సమస్యలను స్థానిక నాయకత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా



స్పందన లేకపోవడంతోనే గాంధీభవన్‌కు వెళ్లాల్సి వచ్చిందని సీనియర్ నాయకులు తెలిపారు. తమ పర్యటన వెనుక ఏ వర్గం, ఏ నాయకుడి ప్రోత్సాహం లేదని.. తమంతట తామే వెళ్లి పార్టీ పెద్దలను కలిసి పరిస్థితిని వివరించామని చెప్పారు. న్యాయం కోసం పార్టీ అధిష్ఠానాన్ని కలవడాన్ని పార్టీ వ్యతిరేక చర్యగా చిత్రీకరించడం సరికాదన్నారు.

**'మా పోరాటం పదవుల కోసం కాదు'**

"మా పోరాటం కేవలం పదవుల కోసం కాదు. దశాబ్దాలుగా పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలు, సీనియర్ నాయకులకు న్యాయం జరగాలన్నదే మా ఆకాంక్ష. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారిని విస్మరిస్తే కార్యకర్తల మనోధైర్యం దెబ్బతింటుంది. పార్టీలో వర్గ విభేదాలు పెరగకుండా అధిష్ఠానం చొరవ తీసుకుని అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలి" అని సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కొట్టరంగ కిషన్, మాజీ మండల అధ్యక్షుడు గురునుల నారాయణ, ఆసిఫాబాద్ నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గం జీవన్, టౌన్ ప్రెసిడెంట్ మండకార్ అనిల్, సామెల సర్పంచ్ వడుగురే సంతోష్, కొట్టినాక భీమ్రావు, కానార్గం సర్పంచ్ జ్యోతికోలే పత్రు, జైపూర్ సర్పంచ్ జముల్దరీ, సర్పంచ్ కొమురం పవన్‌కుమార్, ఉపసర్పంచ్ సామెల రేపాక నాగభూషణం, సీనియర్ నాయకులు పందిర్ల గుండయ్య, మండకార్ మల్లయ్య, మహిళా అధ్యక్షురాలు ఉష, మండల జనరల్ సెక్రటరీ సెండ్ హనుమంతు ధర్మం, నాగోష కేశవరావు, మాజీ సర్పంచ్ కినక సోము, సోనాపూర్ జీపీ ప్రెసిడెంట్ తినక శ్రీనివాస్, నాగోసే రామా తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడెల్లి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**సారంగాపూర్, ఆగస్టు 7: (ప్రజా జ్యోతి** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మహా అడెల్లి పోచమ్మ అమ్మవారిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తలమడుగు మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన పబ్బు అశోక్ కుమారుడు పబ్బు ప్రథమ్ ఇటీవల నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో ఆల్ ఇండియా 461వ ర్యాంకు సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తలమడుగు ప్యాక్స్ చైర్మన్ ఎల్మా శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ అశోక్, కార్తీక్ రెడ్డి, గంగారెడ్డి, మాజీ అడెల్లి చైర్మన్ లక్ష్మీ నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 వేడుకలను ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ కె. హరిత



**ఆసిఫాబాద్ ఆగస్టు 7 ప్రజా జ్యోతి** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, డీఆర్ఓ దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఆర్డీఓలు లోకేశ్వర్ రావు, చెన్నూరి కిష్టయ్యలతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆగస్టు 15న నిర్వహించే వేడుకల కోసం వేదిక అలంకరణ, పోలీస్ గౌరవ వందనం, పతాకావిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. వేడుకలకు వచ్చే ప్రముఖులు, ప్రజల కోసం తాగునీరు, స్నాక్స్, షామియానా, సిట్టింగ్ ఏర్పాట్లతో పాటు నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్య పనులు లోపం లేకుండా చూడాలన్నారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగుల జాబితాను శాఖల వారీగా ఈనెల 12లోగా పంపించాలని సూచించారు. ప్రథమ చికిత్స కోసం వైద్య శిబిరం, అగ్నిమాపక వాహనాన్ని సిద్ధంగా ఉంచాలని, అధికారులంతా సమన్వయంతో పనిచేసి వేడుకలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న రిటైర్డ్ ఉద్యోగిని పరామర్శించిన పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి



నిర్మల్, ఆగస్టు 7: ప్రజా జ్యోతి నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాస్త్రినగర్ వార్డుకు చెందిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎంపీ లింగన్న బ్రెయిన్ స్ట్రోక్‌తో అస్వస్థతకు గురికావడంతో సారంగాపూర్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఎంపి లింగన్న ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ఆయన, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సారంగాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దశరథ్ రాజేశ్వర్, సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ సాక్‌పెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జనన మరణాల నమోదు చట్టంబి1969 నిబంధనలను ఉల్లంఘిస్తూ,విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించి తప్పుడు జనన ధృవీకరణ పత్రం జారీ చేసిన

**సిర్పూర్ (టి) పంచాయతీ కార్యదర్శి పైనీ తిరుపతి, సస్పెండ్, తప్పుడు నమోదు ప్రక్రియలో బాధ్యత వహించిన కంప్యూటర్ ఆపరేటర్ నిలేష్ ను విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన: కొమురం భీం, ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత:**

ఆగస్ట్7, సిర్పూర్ (టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి: కొమురం భీం, ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ (టి) మండలం సిర్పూర్ (టి) గ్రామ పంచాయతీలో తప్పుడు జనన ధృవీకరణ పత్రం జారీ చేసినట్లు నిర్ధారణ కావడంతో పంచాయితీ కార్యదర్శి సస్పెండ్ చేస్తూ కంప్యూటర్ ఆపరేటర్ ను విధుల నుండి తొలగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. సిర్పూర్(టి) గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి పైనీ తిరుపతి విచారణ లో జనన మరణాల నమోదు చట్టం, 1969 నిబంధనలను ఉల్లంఘిస్తూ విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు నిర్ధారణ అయిందని విచారణలో నివేదిక ప్రకారం, సంబంధిత వ్యక్తి పొన్నం శ్రీనిధి కి సంబంధించిన జనన తేదీ రిజిస్టర్‌లో నమోదు లేకపోవడం, దరఖాస్తు స్వీకరించకపోవడం, అవసరమైన ఎటువంటి ఆధార పత్రాలను పరిశీలించకపోవడం జరిగినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా నేరుగా యూనిఫైడ్ బర్త్ అండ్ డెత్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి జనన ధృవీకరణ పత్రాన్ని జారీ చేసినట్లు విచారణలో తేలిందని వివరించారు. విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగం, ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన పంచాయతీ కార్యదర్శి పైనీ తిరుపతిని తక్షణమే సస్పెండ్ చేస్తూ, తదుపరి శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. తప్పుడు నమోదు ప్రక్రియలో బాధ్యత వహించిన కంప్యూటర్ ఆపరేటర్ నీలేష్‌ను విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన, తప్పుడు ధృవీకరణ పత్రాల జారీ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, గ్రామపంచాయతీలలో ప్రజలకు అందించే సేవలు పూర్తిగా పారదర్శకంగా, చట్టబద్ధంగా ఉండాలని, ప్రతి దరఖాస్తును సంబంధిత ఆధారాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించిన అనంతరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత తెలిపారు.

# ఆరుతడి పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి

### విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉంచాలి: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





**ఆసిఫాబాద్, ఆగస్టు 7 ప్రజా జ్యోతి** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆరుతడి పంటలకు అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలని సూచించారు. శుక్రవారం సచివాలయం నుంచి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్రంలో 3 జిల్లాల్లో అధిక, 21 జిల్లాల్లో సాధారణ, 9 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందన్నారు. ఇప్పటివరకు 99.81 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగవుతున్నాయని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులు 20 శాతం కూడా నిండని పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను కాపాడాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కె.హరిత మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదైనందున రైతులను ఆరుతడి పంటల వైపు ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో 1.51 లక్షల స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వనమహోత్సవంలో 45 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# రేషన్ దుకాణంలో బియ్యం పంపిణీపై పరిశీలన

**డీలర్ అంజలీదేవి దుకాణాన్ని సందర్శించిన ఉప సర్పంచ్ మొహర్లే రమేష్**



**ఆసిఫాబాద్ ఆగస్టు 7 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలం బెండర పంచాయతీ పరిధిలోని షాపు నంబర్ 11ను డీలర్ అంజలీదేవి నిర్వహిస్తున్నారు. ఈ రేషన్ దుకాణాన్ని ఉప సర్పంచ్ మొహర్లే రమేష్ సందర్శించి గత మూడు నెలలుగా జరుగుతున్న బియ్యం పంపిణీని పరిశీలించారు. లబ్ధిదారులకు బియ్యం పంపిణీ విధానం, అందుబాటులో ఉన్న నిల్వలు, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి బియ్యం పంపిణీపై వారి నుంచి వివరాలు తెలుసుకున్నారు.రేషన్ బియ్యం పంపిణీలో పారదర్శకత పాటిస్తూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడి కి సక్రమంగా బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని డీలర్‌కు సూచించారు. కార్యక్రమంలో రేషన్ దుకాణం నిర్వాహకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పాఠశాల ముందు ట్రాన్స్‌ఫార్మర్.. చిన్నారులకు ముప్పు!

### పక్కకు మార్చాలని ఉప సర్పంచ్ గురునులే విట్టల్ డిమాండ్



**ఆసిఫాబాద్ ఆగస్టు 7 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని జంబుల్దరి ఎంపీపీ పాఠశాల ముంగిట ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చిన్నారులకు ప్రమాదకరంగా మారిందని గ్రామ ఉప సర్పంచ్ గురునులే విట్టల్ ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణకు, విద్యార్థులు రాకపోకలు సాగించే ప్రాంతానికి అతి సమీపంలోనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు.నిత్యం చిన్నారులు పాఠశాలకు వచ్చిపోతుండటంతో పాటు పాఠశాల ముంగిటే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం వల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు పొంచి ఉందన్నారు. ప్రమాదాలు చోటుచేసుకోకముందే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను పాఠశాలకు దూరంగా సురక్షిత ప్రాంతానికి మార్చాలని కోరారు.చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమస్యను అధికారులు తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ గురునులే విట్టల్ విజ్ఞప్తి చేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను పక్కకు మార్చి పాఠశాల పరిసరాలను విద్యార్థులకు సురక్షితంగా మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పీఎం శ్రీ పాఠశాలల నిధుల్లో గోల్‌మాల్?

## సమగ్ర విచారణకు కెవిపీఎస్ డిమాండ్





**ఆసిఫాబాద్, ఆగస్టు 7 ప్రజా జ్యోతి** జిల్లాలో ప్రధాన మంత్రి శ్రీ పాఠశాలలకు కేటాయించిన నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. 2024-25, 2025-26, 2026-27 సంవత్సరాలకు సంబంధించిన నిధుల వినియోగంపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని కోరింది.ఈ మేరకు కెవిపీఎస్ జిల్లా అధ్యక్షుడు జాడి మల్లయ్య, జిల్లా కార్యదర్శి దుర్గం దింకర్ గురువారం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పీఎం శ్రీ పాఠశాలల నిధుల వినియోగంలో అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై పలు వార్తా కథనాలు వెలువడ్డాయని వారు పేర్కొన్నారు. ప్రజాధనానికి సంబంధించిన అంశం కావడంతో ఆరోపణలపై నిష్పక్షపాతంగా విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు.పీఎం శ్రీ పాఠశాలలకు మంజూరైన మొత్తం నిధులు, చేపట్టిన పనులు, పరిపాలనా, సాంకేతిక అనుమతులు, టెండర్ ప్రక్రియ, బిల్లులు, చెక్కులు తదితర వివరాలను పరిశీలించాలని కోరారు. క్షేత్రస్థాయిలో పనులు పూర్తయ్యాయా? నాణ్యతా ప్రమాణాలు పాటించారా? అనే అంశాలపై కూడా తనిఖీ చేయాలని విజ్ఞప్తి చేశారు.విచారణలో అవకతవకలు రుజువైతే బాధ్యులైన అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత పనులు చేపట్టిన వారిపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విచారణ నివేదికను ప్రజలకు అందుబాటులో ఉంచి పారదర్శకత పాటించాలని కోరారు. ప్రజాధనాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని, ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి నిష్పక్షపాత విచారణ జరపాలని కెవిపీఎస్ నాయకులు కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యాబోధన

## పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో రాష్ట్రంలో రెండో స్థానం వెనుక సమిష్టి కృషి

## ఖమ్మం జిల్లా అధికారుల బృందం మంచిర్యాల పాఠశాలల సందర్శన

**మంచిర్యాల, 7,ఆగస్టు ( ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, ఆశ్రమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ విడుదల చేసిన పర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ) 2025--26 ర్యాంకుల్లో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో రెండో స్థానం సాధించిన నేపథ్యంలో, జిల్లాలో అమలవుతున్న ఉత్తమ విద్యా విధానాలు, స్కూల్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ అమలు, పీజీఐ ర్యాంకు మెరుగుదలకు దోహదపడిన అంశాలను అధ్యయనం చేసేందుకు ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారుల బృందం శుక్రవారం మంచిర్యాల జిల్లాను సందర్శించింది. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. శ్రీజ, జిల్లా విద్యాధికారి జి. సదానందం ఆదేశాల మేరకు ఖమ్మం అర్బన్ మండల విద్యాధికారి కె.వి. శైలజ లక్ష్మి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం సెక్టోరల్ అధికారి వి. రూబీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల--రాజేంద్రనగర్ ప్రధానోపాధ్యాయురాలు కె. గాయత్రి పాల్గొన్న బృందం మందమర్రి మండలం రామకృష్ణాపూర్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హాజీపూర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం తదితర పాఠశాలలను సందర్శించి అక్కడ అమలవుతున్న ఉత్తమ ఆచరణలను పరిశీలించారు.అనంతరం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి. చంద్రయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ఉపాధ్యాయులకు నిరంతర శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శిస్తూ విద్యా ప్రమాణాలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల అభ్యున్నతి, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతు



న్నామని వివరించారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెనూ ప్రకారం పౌష్టికాహారం, శుద్ధమైన తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు నాలుగు శాతం ఉండగా, ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు ఆర్నున్నర శాతానికి పెరిగాయని, ఎనిమిది శాతానికి పెంచేందుకు చర్యలు కొనసాగుతు న్నాయన్నారు.దాదాపు నాలుగు వేల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చేరినట్లు తెలిపారు.ప్రస్తుతం ప్రతిరోజూ 75 నుంచి 80 శాతం వరకు విద్యార్థుల హాజరు నమోదవుతోందని, దానిని 90 శాతానికి పెంచే లక్ష్యంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గైర్హాజరయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారిని క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపేలా పర్యవేక్షిస్తున్నామని అన్నారు.ఉపాధ్యాయుల హాజరును పారదర్శకంగా పర్యవేక్షించేందుకు నియోజకవర్గాల వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, సెలవు తీసుకునే ఉపాధ్యాయులు తప్పనిసరిగా సెలవు దరఖాస్తును అందులో పోస్టు చేసే విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల తనిఖీల సమయంలో సమాచారం ఇవ్వకుండా విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటున్నా మని స్పష్టం చేశారు.గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ విద్యార్థుల చేరికలు, హాజరు పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని,అ పారిశుద్ధ్యం, తాగునీరు, నాణ్యమైన ఆహారం, తల్లిదండ్రులతో నిరంతర సమీక్షల ద్వారా విద్యార్థుల సంక్షేమానికి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మంచిర్యాల జిల్లా విద్యారంగంలో ముందంజలో నిలవడంలో ఉపాధ్యాయుల సమిష్టి కృషి అభినందనీయమని కలెక్టర్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా సర్పంచుల చేతన్య సభలో పాల్గొన్న సారంగాపూర్ మండల సర్పంచ్‌లు



**సారంగాపూర్ , ఆగస్టు 7:ప్రజా జ్యోతి** నిర్మల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన జిల్లా సర్పంచుల చేతన్య సభలో సారంగాపూర్ మండలానికి చెందిన సర్పంచ్‌లు పాల్గొన్నారు.గ్రామ పంచాయతీల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పలువురు సర్పంచ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సారంగాపూర్ మండల సర్పంచ్‌లు కూడా సమావేశంలో పాల్గొని చర్చల్లో భాగస్వాములయ్యారు.

## క్షేత్రస్థాయి సమాచారమే జనగణనకు కీలకం

### డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్‌లో ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలి: భారతి హోళికేరి




**ఆసిఫాబాద్, ఆగస్టు 7 ప్రజా జ్యోతి**జనగణన--2027లో భాగంగా రూపొందించే డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్‌లో క్షేత్రస్థాయిలోని ఖచ్చితమైన సమాచారాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ భారతి హోళికేరి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ప్రణాళిక శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా అవసరమైన సమాచారాన్ని పక్కాగా సేకరించి నమోదు చేయాలని సూచించారు. సమాచార సేకరణకు అవసరమైన సిబ్బందిని నియమించి, వారికి శిక్షణ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 10 నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు పూర్తి వివరాలను సేకరించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కె.హరిత మాట్లాడుతూ జనగణన--2027లో భాగంగా డిస్ట్రిక్ట్ సెన్సస్ హ్యాండ్‌బుక్ తయారీకి అవసరమైన శాఖల వారీ సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలు, వైద్యం, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, మార్కెట్లు, విద్యుత్, కమ్యూనికేషన్స్, రవాణా, రహదారులు, బ్యాంకింగ్, వ్యవసాయం, తాగునీరు తదితర వసతులపై క్షేత్రస్థాయి వివరాలను నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గురువయ్య, డీపీవో భిక్షపతి, డీఎంహెచ్‌వో నాగేంద్రం, ఈఈ సిద్ధిఖీ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు

# జీఎం (ఎస్టేట్స్)గా బాధ్యతలు స్వీకరించిన జి.ఎస్. గోపాల రాజుకు ఘన సన్మానం



**మంచిర్యాల, 7,ఆగస్టు ( ప్రజా జ్యోతి):** సింగరేణి కాలరీస్ కాంగ్రెస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో జీఎం (ఎస్టేట్స్)గా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించిన శ్రీ జి.ఎస్. గోపాల రాజుకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ, జి.ఎస్. గోపాల రాజు సింగరేణి సంస్థ అభివృద్ధికి విశేష సేవలు అందించారని, కొత్త బాధ్యతల్లోనూ సమర్థవంతంగా పనిచేసి సంస్థకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంగ్రెస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అమీర్ శెట్టి నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ వి.వి. రావు, జనరల్ సెక్రటరీ నల్లపూరి రమేష్, కార్పొరేట్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గోలి వెంకటేశ్వర్లు, డీజీఎం, సి.హెచ్. శ్రీనివాస్ (ఎస్ఓఎం--ఎన్విరాన్‌మెంట్), ఈ. లింగమూర్తి (అడిషనల్ మేనేజర్--కార్పొరేట్ సర్వే), పి. తిరుపతి (మేనేజర్--ఎన్విరాన్‌మెంట్), చిందం శ్రీనివాస్ (అడిషనల్ మేనేజర్), హరి ప్రసాద్ (డిప్యూటీ సూపరింటెండెంట్--జియాలజీ విభాగం), టి. శంకర్ (అడిషనల్ మేనేజర్), వి. సుమన్ (డిప్యూటీ సూపరింటెండెంట్--ఎన్విరాన్‌మెంట్), ఏ. రవికుమార్ (డిప్యూటీ మేనేజర్--ఆర్‌ఎండీ), ఏ. వెంకటేశ్వర్లు (జూనియర్ టెక్నికల్ ఆఫీసర్--మెకానికల్)తో పాటు పలువురు ఉద్యోగులు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# గిగ్ వర్కర్లతో ప్రభుత్వ చర్చలు సఫలం

## నేటి నుంచి తలపెట్టిన సమ్మె విరమణ

## సమస్యల పరిష్కారానికి మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ





**మంచిర్యాల, 7,ఆగస్టు ( ప్రజా జ్యోతి):** గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్లతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన చర్చలు సఫలమయ్యాయి. కార్మికుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో నేటి నుంచి (ఆగస్టు 8 నుంచి) చేపట్టాలని నిర్ణయించిన సమ్మెను విరమిస్తున్నట్లు యూనియన్ ప్రతినిధులు ప్రకటించారు. శుక్రవారం సచివాలయంలో శక్తి (కార్మిక, ఉపాధి, శిక్షణ ఫ్యాక్టరీలు), గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్ల ప్రతినిధులతో సమావేశమై వారి సమస్యలు, ప్రధాన డిమాండ్లు, సంక్షేమం, సామాజిక భద్రత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం, వారి హక్కులను పరిరక్షించడం లక్ష్యంగానే రాష్ట్ర ప్రభుత్వం గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టాన్ని తీసుకొచ్చిందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ చట్టాన్ని సమర్థంగా అమలు చేసేందుకు అవసరమైన మార్గదర్శకాలను ప్రభుత్వం రూపొందిస్తోందని, వాటిని త్వరలోనే అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. యూనియన్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన అన్ని సమస్యలు, డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు కొనసాగుతున్నాయన్నారు. చట్టానికి సంబంధించిన మార్గదర్శకాలు అమల్లోకి వచ్చే వరకు గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు, యూనియన్లు ఓపికగా ఉండాలని కోరారు. కార్మికులకు మేలు జరిగేలా అన్ని అంశాలను పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. మంత్రి వివేక్ వెంకటస్వామితో జరిగిన చర్చలపై గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్ల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. తమ సమస్యలు, డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇవ్వడంతో ప్రభుత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ ఆగస్టు 8 నుంచి చేపట్టాలని నిర్ణయించిన సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన గిగ్ వర్కర్ల సంక్షేమ చట్టాన్ని సమర్థంగా అమలు చేసి తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కార్మికశాఖ అదనపు కమిషనర్ గంగాధర్, రవాణా శాఖ అధికారులు, గిగ్, ప్లాట్‌ఫామ్ యూనియన్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంపై హామీ.. పీహెచ్‌సీలో సేవలపై ఆరా




**కెరమెరి, ఆగస్టు 7 ప్రజా జ్యోతి** కెరమెరి మండల సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ కాంబ్లే అనిల్‌కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ సుజాయిత్ ఖాన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనిల్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కెరమెరి మండలానికి గ్రంథాలయం మంజూరు కోసం కృషి చేస్తానని అనిల్ హామీ ఇచ్చారు. తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన సిబ్బందితో మాట్లాడారు. వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా ఆస్పత్రిలో అందుబాటులో ఉండాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెందుర్ ఆనంద్‌రావు, ఉపసర్పంచ్ వాగ్మారే శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాజిద్ దేశ్‌ముఖ్, మాజీ ఎంపీపీ పెందుర్ మోతిరాం తుమ్మగూడ సర్పంచ్ కుంరం భీమ్రావు, దేవపూర్ సర్పంచ్ జాదవ్ అమూల్ కాంగ్రెస్ నాయకులు సిడాం జగన్నాథ్ మొహర్లే రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పుడు జనన ధృవీకరణ పత్రం సమర్పించిన కేసులో కాగజ్నగర్ డిఎస్పీ సమర్పించిన నివేదిక ఆధారంగా

**సిర్పూర్ (టి) పంచాయతీ సెక్రటరీ షైనీ తిరుపతిని అరెస్టు చేసి కోర్ట్ ఎదుట హాజరు పరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది**

**సిర్పూర్ (టి) ఎస్.ఐ డి. సాగర్:**



**ఆగస్టు 7, సిర్పూర్ (టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) గ్రామపంచాయతీ లో పంచాయతీ సెక్రటరీ షైనీ తిరుపతి తప్పుడు జనన ధ్రువీకరణ పత్రం సమర్పించిన కేసులో నిందితుడికి రిమాండ్ కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో ఫిర్యాదుదారుడు తప్పుడు జనన ధృవీకరణ పత్రాన్ని సమర్పించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు సిర్పూర్ (టి) పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగజ్‌నగర్ డీఎస్పీకి సమర్పించిన నివేదిక ఆధారంగా సిర్పూర్ (టి) ఎస్ఐ డి. సాగర్ కేసును దర్యాప్తు చేసి ఈ రోజు సిర్పూర్ (టి) గ్రామ పంచాయతీ సెక్రటరీ షైని తిరుపతి ని అరెస్టు చేసి, చట్టపరమైన ప్రక్రియ పూర్తి అనంతరం న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి రిమాండ్ విధించిందని సిర్పూర్ (టి)ఎస్ఐ, డి. సాగర్ తెలిపారు

# ఆదివాసీ దినోత్సవ కార్యక్రమనికి విజయవంతం చేయాలి

**కెరమేరి అగస్టు7(ప్రజా జ్యోతి** కెరమెరిఈనెల 9న కెరమెరి మండల కేంద్రంలోని కుంరం భీం ఆదివాసీ భవన్లో నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ఆదివాసీ గ్రామాల నుండి ప్రతి ఒక్కరు తరలిరావాలని రాజ్ గోండ్ సేవా సమితి రాయ్ సెంటర్, ఆదివాసీ తుడుం దెబ్బ, ఆదివాసీ సర్పంచుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆదివాసీ భవన్లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యక్రమాల నిర్వహణ, రూట్ మ్యాప్ గురించి చర్చించారు. ఉదయం 10:30 గంటలకు సాకడ చౌరస్తా నుండి ఆదివాసీ సంస్కృతి సంప్రదాయా వాయిద్యాలతో ఆదివాసీ భవన్ వరకు ర్యాలీగా చేరుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కుమురం భీం విగ్రహానికి నివాళులు, జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. తదనం తరం సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్య అతిథుల ప్రసంగాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో రాజ్ గోండ్ సేవా సమితి



అధ్యక్షులు పెందోర్ మోతిరాం, తుడుం దెబ్బ అధ్యక్షులు కుద్మేత సోము, సార్మేడి జంగు, సర్పంచులు పెందోర్ ఆనందరావు, కుంరం అంబరావు, కుద్మేత కొద్దు, తుంరం లచ్చు, ఆత్రం అన్నిగా, బుచ్చయ్య, నాయకులు కుర్సంగా దందు, ఆత్రం కుసుంరావు, కుంరం నాణేశ్వర్, మడవి భరత్, సిడం ధర్ము, కుంరం గుణవంతరావు, తొడసం జగన్నాథ్, ఆత్రం చందన్, మడవి సీతారాం, మడవి తుకారాం, మడవి రాజు, తదితరులు ఉన్నారు.

# వైద్య సాయంతో పునర్జన్మ

**బోథ్, ఆగస్టు 7 (ప్రజా జ్యోతి)**ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా నిలవడంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మండలం, పొచ్చెర గ్రామానికి చెందిన మెట్పల్లి గంగాధర్ బి ఆర్ ఎస్ సోషల్ మీడియా యాక్టివిస్ట్. డీప్ వెయిన్ థ్రంబోసిస్ అనే ప్రాబ్లం తో బాధపడుతున్నాడు. దీంతో తోటి సోషల్ మీడియా మిత్రులు నరేష్ గౌడ్.మంజీర శ్రీనివాస్ లు సోషల్ మీడియా ఇంచార్జ్ కొణతం దిలీప్ దృష్టికి తీసుకు వెళ్లారు. విషయాన్ని కేటీఆర్ కు తెలిపారు. కేటీఆర్ వ్యక్తిగతంగా స్పందించి సకాలంలో ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, శస్త్రచికిత్స (ఆపరేషన్) చేయించి ఆ కుటుంబానికి కొత్త జీవితాన్ని, పునర్జన్మను ప్రసాదించారు.వైద్య సహాయం పొంది సంపూర్ణ





ఆరోగ్యంతో కోలుకున్న అనంతరం, బాధితుడు తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్లో శ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ వారి ఆరోగ్యం గురించి ఆరా తీసి, వారికి ఆత్మీయంగా ధైర్యం చెప్పారు.తమకు ప్రాణదానం చేసి కుటుంబంలో వెలుగులు నింపిన కెసిఆర్ కేటీఆర్ హరీశ్ రావు ల కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కేటీఆర్ మానవత్వం, సకాలంలో అందించిన సహాయం మా జీవితాంతం మరువలేము" అని వారు తీవ్ర ఆవేదనతో, కృతజ్ఞతాభావంతో పేర్కొన్నారు.

# భూ-భారతి సేవలపై జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ

**రిజిస్ట్రేషన్, సక్సెషన్ ప్రక్రి యను నిబంధనల మేరకు నిర్వహించాలి**

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆర్. ఎస్ చిత్రు**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 7, (ప్రజా జ్యోతి )** భూ-భారతి పోర్టల్ ద్వారా ప్రజలకు వేగవంతమైన, పా రదర్శక సేవలు అందించా లంటే సంబంధిత సిబ్బంది పూర్తి అవగాహనతో విధులు నిర్వహించాలని అడిష నల్ కలెక్టర్ ఆర్. ఎస్ చిత్రు సూచించారు. శు క్రవారం స్థానిక టీటీడీసీ సమావేశ మందిరంలో భూ-భారతి పోర్టల్కు సంబంధించిన అంశాలపై జూనియర్ అసి స్టెంట్లు, జీపీఓ లు, టైపిస్టు లు, సీనియర్ అసిస్టెంట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్ర మంలో ఆయన పాల్గొని మాట్లాడారు.భూ-భారతి పోర్టల్లో దరఖాస్తుల నమోదు, పరిశీలన, రికార్డుల నిర్వాహణ, రిజిస్ట్రేషన్, సక్సెషన్ తదితర ప్రక్రియలను ప్రభుత్వ నిబంధనలకు అ నుగు ణంగా, ఎలాంటి పొర పాట్లకు తావులేకుండా నిర్వహించాలని సూ చించారు. ప్రజల నుంచి వచ్చే దర ఖాస్తులను సకాలంలో పరి ష్కరించి, పారదర్శకంగా సేవలు అందించాలని తెలిపారు. ఈ సంద ర్భంగా డిప్యూటీ కలెక్టర్ వంశీ కృష్ణారెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండె



ట్లు పంచాపూల,కవిత భూ- భారతి పోర్టల్ నిర్వహణ, దరఖాస్తుల పరిశీలన విధానం, రికార్డుల నిర్వహణ, సేవల అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరిం చారు.అనంతరం టెక్నికల్ మేనేజర్లు విలాస్ వర్మ, ప్ర శాంత్, రఘుపతి రెడ్డి రిజిస్ట్రేషన్, సక్సెషన్ ప్రక్రియల కు సంబంధించిన సాంకేతిక అంశాలను ప్రదర్శన ద్వారా వివరించారు. పోర్టల్లో దర ఖాస్తుల నమోదు, పరిశీలన, ఆమోద ప్రక్రియ, సాంకే తిక సమస్యల పరిష్కార విధానాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సం బంధిత శాఖల అధికారు లు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో మహిళలు అభివృద్ధి సాధించాలి



**కెరమేరి ఆగస్టు 7(ప్రజా జ్యోతి** కెరమెరి: మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సర్పంచ్ పెందోర్ ఆనందరావు ఆకాంక్షించారు. శుక్రవారం కెరమెరిలోని ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి దత్తరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు సొంత కాళ్లపై నిలదొక్కుకోవడానికి ఉపాధి శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకట్, ఎంపీడీఓ అంజాద్ పాషా, ఏపీఎం ముక్తేశ్వర్, ఎంఈవో ఆదే ప్రకాష్, ఏపీవో మల్లయ్య, అధికారులు, ఐకెపి సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల కోసం ఎంపిడివో కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి

**-- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**నేరడిగొండ ఆగస్టు 07( ప్రజాజ్యోతి):** బోథ్ నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం ప్రారంభిస్తున్న సామాజిక భద్రతా పెన్షన్ల కోసం నేటి నుంచి తమ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో కార్యాలయంలో తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపునిచ్చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ అవసరమైన ధ్రువపత్రాలతో గడువులోగా దరఖాస్తులు సమర్పించి సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని కోరారు.

**దరఖాస్తు చేసుకోవాల్సిన పెన్షన్ వర్గాలు:**

ఒంటరి మహిళ పెన్షన్

వితంతు పెన్షన్

దివ్యాంగుల (వైకల్య) పెన్షన్

గీత కార్మికుల పెన్షన్

చేనేత కార్మికుల పెన్షన్

డయాలసిస్ రోగుల పెన్షన్ (గమనిక: వీరు ఆదిలాబాద్లోని రిమ్స్ ఆసుపత్రిలో దరఖాస్తు చేసుకోవాలి)

ఓ ఫైలేరియా రోగుల పెన్షన్

**గతంలో ఇచ్చిన వారు కూడా మళ్లీ దరఖాస్తు చేయాలి:**

ఇటీవల పెన్షన్ల కోసం దరఖాస్తులు సమర్పించిన వారు సైతం ఈసారి మళ్లీ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దరఖాస్తు ప్రక్రియలో ఎలాంటి సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైనా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు బోథ్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని సంప్రదించ వచ్చని ఆయన తెలిపారు.

# పంట మార్పిడితో రైతులకు మెరుగైన ఆదాయం

**అందుబాటులోని నీటిని శాస్త్రీయంగా వినియోగించాలి జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆగస్టు 15న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి పకడ్బందీ ఏర్పాట్లు**

**వన మహోత్సవ లక్ష్యాలను సాధించడంతో పాటు నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 7, (ప్రజా జ్యోతి )** పంట మార్పిడితో రైతులకు అందుబాటులోని నీటిని శాస్త్రీయంగా వినియోగిం చుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజశ్రీ సూచించారు. ఆదిలాబాద్ జిల్లాలో వ్యవసాయ రంగ అభి వృద్ధి, సా గునీటి వనరుల సద్వినియోగం, ప్రత్యామ్నాయ పంటల సాగు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, వన మహోత్సవం తదితర కార్యక్రమా లను ప్రణాళికాబద్ధంగా అ మలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.ప్రస్తుత వాతావరణ పరిస్థి తులు, వన మహోత్సవం, స్మార్ట్ రేషన్ కార్డుల పంపి ణీ, వ్యవసాయ రంగం, సాగునీటి వినియోగం తదితర అంశాలపై రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, రానున్న రోజుల్లో చేపట్టనున్న చర్యలను కలెక్టర్ మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు.జిల్లాలో పంట మార్పిడి విధానాలను ప్రోత్సహిస్తూ, వరి సాగు విస్తీర్ణాన్ని పరిమితం చేసి రైతులకు మెరుగైన ఆదాయం అందించే ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.ప్రత్యేకంగా కందులు తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, అందుబాటులో ఉన్న నీటి వనరులు, భూసార పరిస్థితులు, మార్కెట్ అవకాశాలకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.జిల్లాలోని వివిధ సాగునీటి ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, సరఫరా, నీటి విడుదల తదితర అంశాలపై సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.అందుబాటులో ఉన్న నీటిని శాస్త్రీయంగా, అవసరాలకు అనుగుణంగా వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలని, నీటి వృథాను అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో నమోదయ్యే వర్షపాతం, వాతావరణ పరిస్థితులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులకు ముందస్తు సూచనలు అందించాలని ఆదేశించినట్లు తెలిపారు.రైతులకు నీటి లభ్యత, సాగు ప్రణాళికలు, పంటల ఎంపికపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయిలో ఇరిగేషన్ అడ్వైజరీ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశాల్లో రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, నీటిపారుదల శాఖల అధికారులు పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆగస్టు 15న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలో అర్హులైన కుటుంబాలందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందేలా పంపిణీ ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నామని పేర్కొన్నారు.వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయడంతో పాటు, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్టు 15న రాష్ట్రవ్యాప్తంగా 1 కోటి 6 లక్షల స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాల్లో పంపిణీ కార్యక్రమానికి అవసరమైన ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.సాగునీటి ప్రాజెక్టుల్లో అందుబాటులో ఉన్న నీటిని అవసరాలకు అనుగుణంగా శాస్త్రీయంగా వినియోగించేలా ప్రణాళికలు రూపొందించాలని, ముఖ్యంగా ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ ఆర్ఎస్ చిత్రు, జెడ్పీ సీఈఓ రవి, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, ఎన్నికల విభాగం పర్యవేక్షణ అధికారి నలంద ప్రియ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, ఆరెస్సెస్ మధ్య సమన్వయం కొరవడింది

బీజేపీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) మధ్య సమన్వయం లోపించిందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే విమర్శించారు. జెన్–జీ యువతపై ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలను బీజేపీ నేతలు పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముంబైలో జెన్–జీ, జెన్–ఆల్ఫా విద్యార్థులతో జరిగిన కార్యక్రమంలో మోహన్ భగవత్ చేసిన ప్రసంగాన్ని ఈ సందర్భంగా దీప్కే ప్రస్తావించారు. “నిరసనలు తెలుపుతున్న జెన్–జీ యువత దేశ వ్యతిరేకులు కాదు, వారి ఆందోళనల్లో నిజాయతీ ఉంది, వారికి నిరసన తెలిపే హక్కు ఉంది” అని మోహన్ భగవత్ స్పష్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బీజేపీకి మార్గదర్శిగా ఉన్న భగవత్ మాటలను ఆ పార్టీ నాయకత్వం వినాలని హితవు పలికారు. గతంలో జంతర్ మంతర్ వద్ద నిరసనలు జరిగినప్పుడు బీజేపీ నేత నితిన్ నబిన్ ఆందోళనకారులను ‘వైరస్’ అని, కేంద్ర మాజీ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ‘ఉగ్రవాదుల బీ టీమ్’ అని వ్యాఖ్యానించిన విషయాన్ని అభిజిత్ దీప్కే గుర్తు చేశారు. వారి మార్గదర్శి మాటలనే బీజేపీ నేతలు ఖాతరు చేయకపోవడం సరికాదని ఆయన అన్నారు. ఈ అంశంపై మోహన్ భగవత్ నేరుగా బీజేపీ నాయకత్వంతో మాట్లాడాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ భిన్నమైన వైఖరులు విస్తృత సంఘ్ పరివార్‌లో ఉన్న అంతర్గత విభేదాలను సూచిస్తున్నాయని అభిజిత్ దీప్కే పేర్కొన్నారు. తమ పార్టీ ఏ రాజకీయ భావజాలానికి కట్టుబడి ఉండదని, కేవలం దేశం, యువతకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే బృందంగా పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## సర్పంచ్‌ల సంఘం జిల్లా జనరల్ సెక్రటరీగా కూనేరు భూమన్న

**అభినందనలు తెలిపిన మండల సర్పంచ్‌లు**



**సారంగాపూర్, ఆగస్టు 7, (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా సర్పంచ్‌ల సంఘం జిల్లా జనరల్ సెక్రటరీగా సారంగాపూర్ గ్రామ సర్పంచ్ కూనేరు భూమన్న ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు సర్పంచ్‌లు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.జిల్లా సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి సమర్థవంతంగా కృషి చేస్తూ, గ్రామ పంచాయతీల అభివృద్ధికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామీణాభివృద్ధికి ఆయన నాయకత్వం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కునేరు భూమన్న మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో విశిష్ట గుర్తింపు పొందాలని మండల సర్పంచ్‌లు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## సిర్పూర్ టీ తెలంగాణ మాలి సంక్షేమ సంఘం పిలుపు



**కేరమేరి ఆగస్టు 7ప్రజా జ్యోతి** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో శుక్రవారం సిర్పూర్ పట్టణంలోని తిలక్‌నగర్‌లో తెలంగాణ మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి తెలంగాణ మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లెండుగురి శ్యాంరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అదే వసంతరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జంతర్ మంతర్ వద్ద చేపట్టనున్న మహా ధర్నా లక్ష్యాలు, ఉద్యమ కార్యాచరణ, భవిష్యత్ కార్యక్రమాలపై నాయకులతో విస్తృతంగా చర్చించారు.వ్యక్తులు మాట్లాడుతూ, మాలి కులానికి ఎస్టీ హోదా సాధన కోసం గత 30 సంవత్సరాలుగా నిరంతర ఉద్యమం కొనసాగుతోందని తెలిపారు. జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నా మాలి సమాజ హక్కుల సాధనలో చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ఉద్యమంలో ప్రతి మాలి కులస్థుడు తప్పనిసరిగా పాల్గొని, ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అదే నాందేవు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీకోడె గంగారాం, మండల అధ్యక్షులు గురుండ్ల నానాజీ, మండల ప్రధాన కార్యదర్శి వడై రవి, పరమేశ్వర్, శంకర్, యువకులు, సంఘ నాయకులు, మరియు పలువురు మాలి కులస్థులు పాల్గొన్నారు.